
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 30.0
కనిష్ఠం 23.0
****

నల్లగొండ

5
ఆదివారం 21 సెప్టెంబరు 2025



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	587.20 (305.6242)	2,41,831	2,41,831
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.60 (4.09)	6,791.62	7,838.65
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	172.209 (41.5360)	2,20,342	2,12,618

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.240

నేడు ఎంగిలిపువ్వు బతుకమ్మ



నల్లగొండ కల్చరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మహిళలు వైభవంగా నిర్వహించే ఎంగిలిపువ్వు బతుకమ్మ పండుగ కోసం జిల్లా ముస్తాబైంది. జిల్లా కేంద్రంలోని వల్లభరావు చెరువు, తదితర ప్రాంతాల్లో వేడుకల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. చెరువు కట్టపై లైటింగ్, భారీకేడ్లను ఏర్పాటుచేస్తున్నారు. బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు మహిళలు చెరువులోకి దిగకుండా సిబ్బందిని ఏర్పాటు చేశారు.

బతుకమ్మ బతుకమ్మ **ఉయ్యాలో** వివరాలు 6లో

సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నల్లగొండ టౌన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆడబిడ్డలందరికీ ఎంగిలి పూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకృతినే దైవంగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను ఆటపాటలతో, ఆనందోత్సాహాల నడుమ నిర్వహించాలన్నారు. ప్రజల జీవితాల్లో బతుకమ్మ పండుగ వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

ఆడబిడ్డలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తున్న బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలందరికీ శుభాకాంక్షలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదలచేశారు. ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఎంగిలి పూలబతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మ వరకు తీరొక్క పూలతో ప్రకృతినే దైవంగా పూజించే గొప్ప పండుగ అని తెలిపారు. తరతరాలుగా మహిళా సామూహిక శక్తికి, ఐక్యతకు దర్పణం బతుకమ్మ అని అన్నారు. రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమానికి బతుకమ్మ వేదికగా నిలిచిందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మహిళల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపట్టిందన్నారు.

డైట్‌లో ఏమిటీ రచ్చ?



జిల్లా కేంద్రమైన నల్లగొండలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో తాజాగా వెలుగుచూసిన ఘటనపై పలు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. డైట్ కళాశాల విద్యార్థినితో అదే ఆవరణలోని పాఠశాల ఉపాధ్యాయుడు అభ్యంతరకరంగా ప్రవర్తించినట్టు వెలుగుచూడటంతో దీనిపై విచారణకు నల్లగొండ ఎంఈవో, డైట్ కళాశాల ప్రిన్సిపాల్‌ను డీఈవో నియమించారు. అయితే ఈ వ్యవహారాన్ని మమా అనిపించేందుకే వీరిని నియమించారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

- (ఆంధ్రజ్యోతి, నల్లగొండ):

- విచారణపై పలు అనుమానాలు
- ఉపాధ్యాయుడిని కాపాడే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణలు
- విచారణ అధికారులను మార్చాలని డిమాండ్

నల్లగొండ డైట్ కళాశాలకు ఏళ్లుగా మంచి పేరుంది. కాగా, ఇటీవల జరిగిన సంఘటనతో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. గత జూలై మాసంలో డైట్‌లో ఓ డీఈడీ విద్యార్థితో కళాశాల ఆవరణలోని పాఠశాల ఉపాధ్యాయుడు వ్యవహరించిన తీరు ఆలస్యంగా వెలుగుచూడటం, సదరు ఉపాధ్యాయుడు ఇదే తీరుతో గతంలో సస్పెండ్ అయినా, ఆయన్ను తిరిగి అక్కడే నియమించడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇవే ఆరోపణలతో సస్పెండ్ అయిన ఆయన్ను అక్కడే నియమించకుండా ఉంటే ఈ వ్యవహారం జరిగేది కాదని పేర్కొంటున్నారు.

అసలేం జరిగిందంటే?

డీఈడీ శిక్షణలో భాగంగా విద్యార్థులను జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలలకు శిక్షణ నిమిత్తం పంపిస్తుంటారు. శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన అనంతరం కళాశాలలో విద్యార్థులందరితో సమావేశం నిర్వహించి వారి తొలి శిక్షణ అనుభవాలను, అక్కడ ఎదుర్కొన్న ఇబ్బందులపై అధ్యాపకులు అభిప్రాయాలను తెలుసుకుంటారు. ఇలా డైట్‌లో జూలై మాసంలో కార్యక్రమాన్ని నిర్వహించగా ఓ విద్యార్థిని డైట్ కళాశాల ఆవరణలోని పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడి నుంచి తనకు ఎదురైన చేదు అనుభవాన్ని అందరు విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో వివరించినట్టు సమాచారం. దీంతో కళాశాల బాధ్యులు, అధ్యాపకులు సదరు ఉపాధ్యాయుడిని పిలిచి వివరణ అడిగినట్టు తెలిసింది. అయితే అతడు చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు వారినే దబాయించే ప్రయత్నం చేసినట్టు వినికిడి. దీంతో కళాశాల అధ్యాపకులు ఖంగుతిన్నారు.

అయితే అక్కడే ఉన్న మహిళా అధ్యాపకులు, సిబ్బంది సదరు ఉపాధ్యాయుడి తీరుతో ఆగ్రహం వ్యక్తం చేసి విద్యార్థినితో అనుచితంగా ప్రవర్తించడమేగాక దబాయించడమేంటని ఎదురుతిరిగినట్టు తెలిసింది. దీంతో సదరు ఉపాధ్యాయుడు సమాధానం చెప్పకుండా వెళ్లిపోయాడు. మహిళా అధ్యాపకులు, సిబ్బంది ఎదురుతిరగడంతో ఆ రోజు వాడివేడిగా చర్చ జరిగినట్టు వినికిడి. ఒక విద్యార్థి బాహాటంగా తనకు జరిగిన అన్యాయాన్ని, కీచక ఉపాధ్యాయుడు తనను మానసికంగా పెట్టిన ఇబ్బందులను ఏకరువు పెట్టగా, వెంటనే విషయాన్ని ఉన్నతాధికారులకు చెప్పి చర్యలకు సిఫారసు చేయాల్సిందిపోయి అంతా మిన్నకున్నారు. అయితే ఈ విషయం ఆ నోటా ఈ నోట వెలుగుచూసింది.

విచారణ అధికారులను మారిస్తేనే..

గతంలో ఇదే వ్యవహార శైలితో సస్పెండ్‌కు గురైన ఉపాధ్యాయుడిని తిరిగి అదే పాఠశాలలో నియమించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయనే తిరిగి జూలై మాసంలో విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించినట్టు తెలుస్తోంది. ఆయన్ను అదే స్థానంలో నియమించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినవస్తోంది. కాగా, తాజా ఘటనపై విచారణను అటకెక్కించి విషయాన్ని సర్దుమణిగేలా చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఉపాధ్యాయుడిని కాపాడేందుకు కొన్ని సంఘాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయని, విద్యాశాఖ పెద్దలు సైతం తూతూ మంత్రంగా విచారణను ముగించాలని చూస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడు, ప్రస్తుతం ఆయనపై

- మిగతా 8వ పేజీలో...

సత్వర న్యాయం అందించాలి

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న హైకోర్టు జడ్జి జస్టిస్ విజయసేన్‌రెడ్డి

నల్లగొండ టౌన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయవాదులు న్యాయస్థానాలకు సంపూర్ణ సహకారం అందించాలని హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలనా జడ్జి జస్టిస్ విజయసేన్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన న్యాయవాదుల సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయవాద వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని అన్నారు. డబ్బే ప్రధానం కాదని, సేవలతోనే సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు. న్యాయవాదులు నిరంతరం వివిధ కోర్టుల తీర్పులను అధ్యయనం చేస్తూ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. జిల్లా న్యాయాధికారి ఎం.నాగరాజు మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో కక్షిదారులకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కట్ట అనంతరెడ్డి, మంద నగేష్, పెరుమాళ్ల శేఖర్, ఫిరోజ్, నాంపల్లి భాగ్య, కీసర శ్రీనివాస్‌రెడ్డి, ఎం.ఆదిరెడ్డి, జి.వెంకటేశ్వర్లు, జి.వెంకటరమణారెడ్డి, ఎన్.భీమార్జున్‌రెడ్డి, జి.జవహర్‌లాల్, ఎం.ప్రమీల, ఎన్.సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ స్వాగతం: జిల్లా కేంద్రానికి వచ్చిన హైకోర్టు జడ్జి జస్టిస్ బి.వి జయసేన్‌రెడ్డి కలెక్టర్ శనివారం కోర్టు ఆవరణలోని అతిథిగృహం వద్ద మర్యాద పూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఎస్పీ శివరాంరెడ్డి, తదితరులు ఉన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి

శాలిగౌరారం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై.శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఇటుకులపహాడ్ గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. గ్రామంలో దివ్యాంగులైన జిల్లోజు పూలమ్మ, జిల్లోజు రాములుకు సదరం సర్టిఫికెట్లు, వారికి రూ.2వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగులైన అక్కాతమ్ముడు పూలమ్మ, రాములుకు త్వరలోనే పెన్షన్, ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు.అనంతరం గ్రామంలోని హైస్కూల్, పీఎస్‌ను తనిఖీచేసి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. శ్రీనిధి రుణాల రికవరీ గురించి స్వయం సహాయక మహిళా సంఘాలతో చర్చించారు. పాఠశాల ఆవరణలో మొక్క నాటారు. దివ్యాంగ అక్కా సోదరుడికి కాంగ్రెస్ నేత సుల్తాన్ యల్లయ్య, రామలింగమ్మ దంపతులు మినీ గ్యాస్ సిలిండర్‌ను అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఉపాధి హామీ ఏపీవో జంగమ్మ, ఈసీ విశ్వనాథుల వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీచేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

వేములపల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు తప్పనిసరిగా వారి పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను, ప్రాథమిక పాఠశాలలను, హాస్టళ్లను సందర్శించాలన్నారు. వైద్యులు, ఆర్‌బీఎస్‌కే బృందాలు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైతే మెరుగైన చికిత్స కోసం సమీపంలోని ఏరియా ఆస్పత్రులకు పంపాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలన్నింటినీ ప్రభుత్వం జారీచేసిన ప్రొఫార్మలో పొందుపరచాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టిసారించి గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. విష జ్వరాలతో వచ్చిన వారిని నిరంతరం పరీక్షించి చికిత్స అందించాలన్నారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించి అవసరమైన వైద్య పరీక్షలు చేయాలన్నారు. ఆమె వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో కేస రవి, మండల వైద్యాధికారి డాక్టర్ సుచరిత, ముస్తాక్‌అహ్మద్, ఎంపీడీవో దండ జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ హేమలత, శాంతాకుమారి, ఆర్ఐ మహేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి

(ఆంధ్రజ్యోతి, మాడ్గులపల్లి): విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం మండలంలోని కుక్కడం గ్రామంలోని కేజీబీవీని ఆమె తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. దసరా సెలవులు ఉన్నందున పాఠశాలలోని విద్యార్థినులను తీసుకెళ్లేందుకు వచ్చిన తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడి వసతి సదుపాయాలపై ఆరా తీశారు. ఆమె వెంట ఎస్‌వో వసంత, సిబ్బంది సునీత, తదితరులు ఉన్నారు.

సంక్షేమ బోర్డు రక్షణకు ఐక్య పోరాటాలు

సీఐటీయూ నేత రాములు



మహాసభలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు

నల్లగొండ రూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కార్మికులు పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డు రక్షణకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వంగూరి రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.కోటమరాజు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని పెద్దబండలో నిర్వహించిన సంఘం జిల్లా సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను మార్పు చేసి నాలుగు కోడ్‌లుగా విభజించిందన్నారు. ఈ లేబర్‌కోడ్‌లు కార్మికులను కట్టు బానిసలుగా చేస్తాయని ఆరోపించారు. అడ్డా ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అడ్డాకు వచ్చే వారి పేర్లు నమోదుచేసుకొని పనిలేని రోజుల్లో సంక్షేమ బోర్డు ద్వారా సగం కూలి చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 23న లేబర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభ ప్రారంభానికి ముందు సంఘం జెండాను జిల్లా అధ్యక్షుడు కంచి కేశవులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో తుమ్మల వీరారెడ్డి, చినపాక లక్ష్మీనారాయణ, భైరం దయానంద్, జ్యోతి ఉపాధ్యక్షుడు, ఎండి.సలీం, సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, యాదయ్య, అవుట రవీందర్, పోలే సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి



క్రీడాకారులతో నాగం వర్షిత్‌రెడ్డి, బండారు ప్రసాద్ తదితరులు

నల్లగొండ టౌన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక విపస్యా స్కూల్‌లో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ జిల్లా జట్టు ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఫుట్‌బాల్ క్రీడలో నల్లగొండ జట్టును ప్రథమ స్థానంలో ఉంచాలన్నారు. నిస్వార్థంగా క్రీడలకు సేవ చేస్తున్న కోచ్‌లకు, అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెపాఆరు. అసోసియేషన్ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, అధ్యక్షుడు బండారు ప్రసాద్ మాట్లాడుతూ దేశం తరపున నార్వేలో జరిగిన ఫుట్‌బాల్ క్రీడల్లో నల్లగొండ నుంచి ఆడిన లావణ్యకు రూ.25వేలు ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్ భావన శ్రీనివాస్ అందించడం అభినందనీయమన్నారు. అనంతరం జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్‌ను వర్షిత్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఒరుగంటి శ్రీనివాస్, కోచ్ లత, కందికట్ల దాసు, బొడ్డుపల్లి సునీత, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కుంభకోణాలకు కేరాఫ్ నల్లగొండ

(ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ టౌన్): జిల్లా కాంగ్రెస్ కుంభకోణాలకు కేరాఫ్‌గా మారిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి విమర్శించారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో కాపర్ విక్రయించి కుంభకోణానికి పాల్పడిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, యూరియాను దారి మళ్లించారని ఆరోపించారు. గూడ్స్ రైలులో వచ్చిన యూరియాను జానా తనయులైన ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి వారి ప్రాంతాలకు తరలించుకున్నారన్నారు. యూరియా అక్రమ తరలింపుతో వచ్చిన డబ్బునే ఎమ్మెల్యే బీఎల్‌ఆర్ సీఎం రేవంత్‌రెడ్డికి ఇచ్చారన్నారు. బీఎల్ఆర్ ఇచ్చిన డబ్బుతీసుకొని కుంభకోణంలో సీఎం భాగస్వామ్యులయ్యారన్నారు.

పండగ పూట పస్తులుండాల్సిందేనా

మెడికల్ కళాశాల అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఆవేదన



నిరసన తెలుపుతున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బంది

నల్లగొండ టౌన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): వేతనాలు రాకపోవడంతో దసరా పండగ పూట కూడా పస్తులుండాల్సిందేనా అని మెడికల్ కళాశాల అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు నెలలుగా అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ నిర్వాహకులు వేతనాలు ఇవ్వకపోవడంతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. వెంటనే వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం విధులను బహిష్కరించి మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేషన్ భవనం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, మెడికల్ కళాశాలలో మొత్తం 40 మంది వరకు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. కాంట్రాక్ట్ దక్కించుకున్న ముంబైకి చెందిన ఏజెన్సీ నిర్వాహకులు బాధ్యతలను ఇక్కడున్న వారికి అప్పగించి చేతులు దులుపుకోవడంతో నెలనెలా రావాల్సిన వేతనాలు సక్రమంగా అందక తరచూ ఆందోళనలు చేయాల్సి వస్తోందన్నారు. దీనికి తోడు ఈపీఎఫ్, ఈఎస్ఐ కూడా గడిచిన ఏడాది కాలంగా చెల్లించడం లేదన్నారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో పస్తులుండాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజానయ్య, రాజి, ప్రశాంత్, రజిత, నాగమణి, మధు, మురళి, కవిత, చంద్రమ్మ, సైదమ్మ, శైలజ, జ్యోతి, కవిత, శిల్ప తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మహిళా శిశు సంక్షేమాధికారి కృష్ణవేణి

ప్రతీ ఒక్కరు పోషకాహారం తీసుకోవాలి

చందంపేట, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు పోషకాహారం తీసుకోవాలని జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్వస్థ్ నారీ శక్తి అభియాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బాలికలు, గర్భిణులు, మహిళలు, యువతులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. దీంతో రోగనిరోధకశక్తి పెరగడంతోపాటు శరీరానికి కావాల్సిన అన్ని రకాల పోషకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్‌బాబు, మండల వైద్యాధికారి చందులాల్, సీడీపీవో చంద్రకళ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ప్రసన్న, సత్యకుమారి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌లో బాధితులకు నిధుల వాటా పెంచాలి

మునుగోడు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): నిరుపేద, పేద మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఎంతగానో భరోసానిచ్చే ముఖ్యమంత్రి సహాయనిధి పథకం (సీఎంఆర్‌ఎఫ్) ద్వారా బాధితులకు చెల్లించే నిధుల వాటాను పెంచాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో సంస్థాన్‌నారాయణపురం, చిట్యాల, మునుగోడు మండలాలకు చెందిన బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేదలు తమ ఆరోగ్యం బాగుకోసం కోసం ఖర్చు చేసిన మొత్తంలో సగం సైతం చెల్లించకపోవడంతో బాధితులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో కె.శ్రీనివాస్, రామచంద్రం, బొల్గూరి నర్సింహ, వెంకటేశ్వర్లు, గాలయ్య, లాలు, చలపతి, పాల్గొన్నారు.

తెలంగాణ ప్రాంతంలో జానపద సాంప్రదాయంలో జరుపుకునే నవరాత్రి ఉత్సవాల్లో బతుకమ్మ పండుగది ముఖ్యభూమిక. ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి నుంచి మొదలుకుని నవమి వరకు ప్రతి పల్లె, పట్టణాల్లో బతుకమ్మ సందడి నెలకొంటుంది. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలకు బతుకమ్మ నిలువుటద్దం. మహిళలకు ఇష్టమైన పూలపండుగ బతుకమ్మ. తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలను వైభవంగా నిర్వహించుకునేందుకు మహిళలు సిద్ధమవుతున్నారు. నేడు ఎంగిలిపువ్వు బతుకమ్మతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ కల్చరల్)

బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో

- తొమ్మిది రోజుల పాటు వేడుకలు
- నేడు ఎంగిలిపువ్వు బతుకమ్మ
- పూలతో నిండిన మార్కెట్లు



జానపదుల ఇలవేల్పు అయిన బతుకమ్మను ముగ్గురమ్మల మూలపుటమ్మగా భావిస్తారు. బతుకమ్మ సంబురానికి సన్నిహిత సంబంధం ఉందని చెప్పే ఎన్నో గాథలు ప్రచారంలో ఉన్నాయి. ధర్మాంగుడనే రాజు ఆయన భార్య సత్యవతికి 100 మంది పుత్ర సంతానం కలిగి చనిపోతారు. ఆ దంపతులు లక్ష్మీదేవిని వేడుకుంటే ఆ ఇంట ఆడపిలగా పట్టిందని ప్రచారం. పుట్టిన ఆ శిశువును చిరంజీవిగా కలకాలం జీవించాలని ఆశీర్వదిస్తూ బతుకు+అమ్మ=బతుకమ్మ అని పేరు పెట్టి కొలుస్తున్నట్టు ఓ కథ విశేషంగా ప్రచారంలో ఉంది. మహిషాశురుడిని సంహరించి కర్తవ్యాన్ని నిర్వహించిన దుర్గాదేవి ప్రజలకు కొత్త జీవితాన్ని, బతుకును ప్రసాదించింది. బతుకునిచ్చిన బతుకమ్మ కాబట్టి గ్రామీణులు ఆమెను బతుకమ్మగా పిలుస్తున్నారు. దక్ష ప్రజాపతి వల్ల అవమానం పొందిన సతీదేవి అగ్నికి ఆహుతి అయితే శివుడు అగ్రరూపుడై దక్ష యజ్ఞాన్ని ధ్వంసం చేశాడు. యజ్ఞ గుండంలో పడి భస్మీపటలమైన సతీదేవి ప్రతీకగా పసుపు గౌరమ్మను సృష్టించారు. ఆమె బతికి బతుకునిచ్చే తల్లి కాబట్టి సతీదేవే బతుకమ్మ అయిందని మరో కథనం. చోళరాజు, ధర్మాంగుడు, సత్యవతి దంపతులకు కారణజన్ములైన అంశం కూడా పురాణాల్లో ఉంది. 12వ శతాబ్దం నుంచి బతుకమ్మ పాటలు నాలుకలోకి వచ్చాయంటారు. కాకతీయుల కాలంలో రుద్రమదేవి ఓరుగల్లు రాజ్యానికి ఒక స్త్రీ రాణిగా ఉండడాన్ని సహించని సామంతరాజులు పథకం పన్నిన నేపథ్యంలో రుద్రమదేవికి సహకరిస్తూ ఒక స్త్రీ ఆయుద్ధంలో వీరమరణం పొందింది. అందుకు గుర్తుగా రుద్రమదేవి తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు నిర్వహించినట్లు కూడా కథనం ఉంది. ప్రకృతిని పూజించి పరిరక్షించటం, ప్రేమను పంచటం అన్న ఆత్మీయ సందేశాన్ని బతుకమ్మ మనకు అందిస్తుంది.



పూలకు డిమాండ్

బతుకమ్మ పండుగల్లో మొదటిరోజున నిర్వహించే ఎంగిలిపువ్వు బతుకమ్మను పేర్చేందుకు మహిళలు భారీ సంఖ్యలో పూలను కొనుగోలు చేస్తున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో పూలు భారీ ఎత్తున కుప్పలుగా పోసి విక్రయిస్తున్నారు. పూలకు డిమాండ్ ఉండడంతో వ్యాపారస్తులు 50 గ్రాములకు రూ.70 చొప్పున విక్రయించారు. బంతిపూలు, చామంతిపూలు, వివిధ రకాల బంతి పూలు పట్టణమంతా వివిధ ముఖ్య ప్రాంతాల్లో కుప్పలుగా పోయడంతో మార్కెట్లు, పట్టణమంతా పూలమయంగా మారింది.

తీర్చిదిద్దడమూ కళే..

బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దటంలో మహిళలు పోటీపడుతుంటారు. ముందుగా పళ్లెంలో గుమ్మడిపూలను పర్చి వాటిపై తంగేడు, గడ్డిపువ్వు, గునుగు, రుద్రాక్ష, బీర, జిల్లేడు, కట్ల పువ్వులు, గన్నేరు, బంతి, సొర, గోరింట, నాచు, వంటి పుష్పాలను క్రమపద్ధతిలో అమర్చుతారు. ఆ పూలరాశిపై తమలపాకులో పసుపుతో తయారుచేసిన గౌరమ్మను ఉంచుతారు. పుష్ప సౌందర్యంతో శోభిల్లే ఈ సముదాయాన్ని బతుకమ్మగా వ్యవహరిస్తారు.

సామూహికం, రాగయుక్తం

బతుకమ్మలను డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి ఒక చోట పెట్టి, వాటి చుట్టూ తిరుగుతూ సామూహికంగా, లయబద్ధంగా పాటలు పాడుతూ ఉల్లాసంగా గడుపుతారు. ఒకరు పాటలు చెబుతుంటే మిగిలినవారు రాగయుక్తంగా పాడుకుంటారు. ఒక్కొక్క పువ్వేసి చందమామ.. బంగారు బతుకమ్మ చందమామ అంటూ అడుగులు వేస్తుంటారు. బతుకమ్మ, గౌరమ్మలను కీర్తిస్తూ, అనేక సందర్భాల్లో ఘటనలకు అనుగుణంగా పాటలు కట్టి పాడుతుంటారు. రామాయణం, మహాభారతాలతో పాటు తెలంగాణ పాటలను పాడతారు. ఆటపాటల అనంతరం బతుకమ్మలను తమ సమీపంలోని కాల్వలు, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు.



రోజుకో పేరుతో..

పెత్రమావాస్య నుంచి నవమి వరకు తొమ్మిది రోజుల పాటు మహిళలు రకరకాల పూలతో బతుకమ్మలను అలంకరించి పూజిస్తారు. బతుకమ్మలను ఆడిన తర్వాత ప్రసాదాన్ని పంపిణీ చేస్తారు.

రోజుకో	పేరున
మొదటి రోజున	ఎంగిలిపువ్వు
రెండవ రోజున	అటుకుల
మూడో రోజున	ముద్దపప్పు
నాలుగో రోజున	నాన బియ్యం
ఐదో రోజున	అట్ల
ఆరో రోజున	అలిగిన
ఏడో రోజున	వేపకాయ
ఎనిమిదో రోజున	వెన్నముద్దల
9వ రోజున	సద్దుల బతుకమ్మ

(ఆంధ్రజ్యోతి-భువనగిరి టౌన్)

విశిష్ఠం అమ్మవారి ఉత్సవం

● తొమ్మిదిరోజుల పాటు బస్తీ మొత్తం మద్యం, మాంసానికి దూరం ● బస్తీని మెప్పించిన యువత ● అమ్మవారి నిమజ్జనం పూర్తయ్యాకే అసలైన దసరా

అమ్మవారి నవరాత్రోత్సవాలు అంటే ఎవరికైనా స్ఫురించేవి విగ్రహ ప్రతిష్ఠ, పూజలు, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, ఘనంగా నిమజ్జన శోభాయాత్ర. కొద్ది మంది యువత అమ్మవారి మాలధారణ చేస్తుండగా కొందరు మాత్రమే నియమాలు పాటిస్తారు. కానీ యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరిలోని రాజేంద్రనగర్(జంఖనాగూడ) ఇందుకు భిన్నం. మండపంలో ప్రతిష్ఠించిన అమ్మవారిని ఇంటి దేవతగా పరిగణిస్తూ తొమ్మిది రోజుల పాటు బస్తీ వాసులందరూ భక్తి నియమాలు పాటించడం, మద్యం, మాంసానికి దూరంగా ఉంటారు. దసరాను కూడా కేవలం మిఠాయిలతోనే జరుపుకోవడం ఈ బస్తీ ప్రత్యేకత.

1977లో ఈ బస్తీలో సోమేశ్వర భక్తభజన మండలి ఏర్పాటైంది. అప్పటి నుంచి క్రమం తప్పకుండా వినాయక నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు. అయితే దేవి నవరాత్రి ఉత్సవాల విశిష్టతను తెలుసుకున్న ఆ బస్తీ యువత గతేడాది అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి నవరాత్రి వేడుకలను నిర్వహించాలని సంకల్పించారు. కానీ యువత ప్రయత్నాలను బస్తీలోని పలువురు అడ్డుకునేందుకు యత్నించారు. వేడుకలను నిష్ఠగా నిర్వహించాలని, భక్తి నియమాలు విస్మరిస్తే బస్తీకే చేటు జరుగుతుందని హెచ్చరించారు. అయినప్పటికీ కొంతమంది యువత అమ్మవారి దీక్షను స్వీకరించి ఉత్సవాలను ప్రారంభించారు. వారికి మరికొందరు యువత అండగా నిలిచారు. నిష్ఠ, నియమాలతో వేడుకలను నిర్వహిస్తామని, అపచారానికి అవకాశం ఇవ్వమని బస్తీవాసులకు నచ్చజెప్పారు. దీంతో యువతలో వచ్చిన మార్పు, పట్టుదల, నవరాత్రి వేడుకల నిర్వహణకు పాటిస్తున్న కఠిన నియమాలను చూసిన బస్తీవాసులు తాము కూడా దీక్ష చేయాలని సంకల్పించారు. ఈ మేరకు గతేడాది బస్తీవాసులు మద్యం, మాంసం, ఇతర దురలవాట్లకు దూరంగా ఉన్నారు. ఇదే తంతును ఈ ఏడాది వేడుకలలో పాటించేందుకు రాజేంద్రనగర్ వాసులు సిద్ధమవుతున్నారు.



రాజేంద్రనగర్‌లో అమ్మవారి మండపం

అక్టోబరు 5న దసరా

బస్తీలో పలు సామాజికవర్గాలకు చెందిన సుమారు 100 ఇళ్లలో 150కి పైగా ఉన్న కుటుంబాలలో సుమారు 500 మంది వరకు నివసిస్తున్నారు. వీరిలో నిత్య వ్యవసాయ కూలీలు, వీధి వ్యాపారులు, పేదలే అధికం.అమ్మవారి నిమజ్జనం పూర్తయ్యే వరకు బస్తీవాసులు మద్యం, మాంసానికి దూరంగా ఉంటారు. అయితే అక్టోబరు 3న నిమజ్జనంతో ఉత్సవాలు ముగుస్తాయి. కానీ మధ్యలో 2న వచ్చే దసరాను మిఠాయిలతో జరుపుకుని 5న(ఆదివారము) అసలైన దసరా సంబురాలను జరుపుకునేందుకు రాజేంద్రనగర్ వాసులు సిద్ధమయ్యారు. ఈ మేరకు బస్తీ వాట్సాప్ గ్రూపుల్లో సమాచారాన్ని పంచుకున్నారు.

ఈ ఏడాది కూడా అదే కట్టుబాటుతో..



దేవీనవరాత్రోత్సవాల నిర్వహణకు బస్తీ యువత గతేడాది సిద్ధమయ్యారు. నియమ, నిష్ఠలతో చేయాల్సి ఉంటుందని కాబట్టి వారించే ప్రయత్నాలు చేశాం. ఉత్సవ నిర్వహణలో యువత చూపిన చిత్తశుద్ధితో బస్తీ వాసులందరం గతేడాది నవరాత్రుల పాటు మద్యం, మాంసం తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలని కట్టుబాటు చేసుకున్నాం. ఈ ఏడాది కూడా అదే కట్టుబాటులో ఉంటూ దసరాను అక్టోబరు 2 బదులు 5న పండుగ సంబురాలు చేసుకుంటాం.

ఇట్టబోయిన గోపాల్, రాజేంద్రనగర్.

మాలో మార్పు వచ్చింది



మా బస్తీలో భిన్న సామాజిక వర్గాలకు చెందిన వారే అధికం. ఈ నేపథ్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను నిష్ఠగా నిర్వహిస్తే యువతలో మార్పు వస్తుందని సోమేశ్వర భక్తభజన మండలి సభ్యులం భావించాం. ఆ లక్ష్యంతో గతేడాది ప్రారంభించిన ఉత్సవాలతో బస్తీ అంతా ఈ ఏడాది కూడా నిష్ఠలోకి వెళ్తుంటడం సంతోషంగా ఉంది.

భాను ప్రసాద్, ఉత్సవాల నిర్వాహకుడు

నిష్ఠ మా బస్తీ ప్రత్యేకత



దేవీనవరాత్రుల పాటు నిష్ఠగా ఉండటం మా బస్తీ ప్రత్యేకత. ఆ 9రోజుల పాటు అన్ని ఇళ్లలో మద్యం, మాంసం వాడరు. అందరికి భిన్నంగా దసరాను కూడా మిఠాయిలతోనే జరుపుకుంటాం. అమ్మవారిని ప్రతి రోజూ విశేషరీతిలో అలంకరిస్తాం. ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తాం. బస్తీ వాసులందరూ ఉత్సాహంగా పాల్గొంటారు.

బీరకాయల సుధ, రాజేంద్రనగర్.

గొడకొండ్లలో 15 ఏళ్లుగా..



గొడకొండ్ల గ్రామంలో అమ్మవారి దీక్ష తీసుకున్న గ్రామస్థులు(ఫైల్)

(ఆంధ్రజ్యోతి-చింతపల్లి)

ఆధునిక పోకడలు ఉన్న యువత నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో ఆధ్యాత్మిక బాటలో పయనిస్తోంది. చేతిలో సెల్‌ఫోన్, సరదాలు, షికార్లు కోరుకునే వారు అందుకు భిన్నంగా దేవీనవరాత్రోత్సవాలను మాత్రం క్రమశిక్షణతో నిర్వహిస్తున్నారు. చింతపల్లి మండలం గొడకొండ్ల, పోలేపల్లిరాంనగర్, తక్కళ్లపల్లి, ఉమ్మాపురం, చాకలిశేరుపల్లి, అంగడి కుర్మపల్లి, ఎం.మల్లేపల్లి, సాయిరెడ్డిగూడెం, చింతపల్లిలోని యువకులు దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటుచేసి తొమ్మిది రోజుల పాటు దీక్ష తీసుకుంటున్నారు. గొడకొండ్ల గ్రామంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వల్లపు శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో 15 ఏళ్లుగా గ్రామ రచ్చబండ వద్ద దేవీనవరాత్రోత్సవాలను నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ వర్ణాల చీరలను, ప్రసాదాలను, పూలదండలతో పాటు చండీహోమాలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం రూ.2 లక్షల వరకు ఖర్చు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ తొమ్మిదిరోజుల పాటు గ్రామాలు ప్రత్యేకపూజలతో పాటు భజనలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటున్నాయి.

అదృష్టంగా భావిస్తున్నాం



గ్రామంలో దుర్గామాతాను 15 ఏళ్లుగా ప్రతిష్ఠిస్తున్నాం. భక్తితో అమ్మవారి దీక్షా తీసుకోని పూజలు చేస్తున్నాం. నాతో పాటు కమిటీ సభ్యులకు 15 మంది దీక్ష తీసుకుంటారు. దీక్షతో మానసిక ఉల్లాసంతో పాటు ప్రశాంతమైన జీవితాన్ని పొందుతున్నాం. గ్రామస్థుల సహకారంతో భక్తి భావాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నాం.

వల్లపు శ్రవణ్, కమిటీ అధ్యక్షుడు, గొడకొండ్ల

మాడవీధుల్లో స్వర్ణరథంలో అమ్మవారు



దేవరకొండలోని వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంలో ఏర్పాటుచేసిన స్వర్ణరథం



(ఆంధ్రజ్యోతి-దేవరకొండ)

నల్లగొండ జిల్లా దేవరకొండలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారిని స్వర్ణరథంలో ఊరేగించేందుకు ఏర్పాట్లుపూర్తయ్యాయి. స్థానిక వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఇటీవల ఏర్పాటు చేసిన స్వర్ణరథం రాష్ట్రంలోనే మొదటి. ఈ ఆలయంలో వైభవంగా నిర్వహించే ఉత్సవాలకు ఈ ఏడాది నుంచి స్వర్ణరథం ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది.

దేవరకొండలో 1984లో శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయాన్ని నిర్మించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రతీ ఏటా వినాయక, దేవీనవరాత్రోత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తారు. ఈ పర్యాయం వేడుకలకు ఆలయం ముస్తాబైంది. ఇప్పటికే పురవీధుల్లో ఆర్చీలు ఏర్పాటుచేశారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఇటీవల ఏర్పాటుచేసిన స్వర్ణరథంలో అమ్మవారిని ప్రతిరోజూ దేవాలయ మాడవీధుల్లో ఊరేగించనున్నారు. అదేవిధంగా అక్టోబరు 4న అమ్మవారి శోభాయాత్ర కన్నులపండువగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు. అదేవిధంగా దాతల సహకారంతో అమ్మవారికి 102 గ్రాముల బంగారు హారం, స్వర్ణకిరీటం తయారుచేయించారు. ఈ ఉత్సవాలకు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఆర్యవైశ్యులు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుంటారు.

మొక్కులు తీర్చే దైవం వాసవీమాత



కోరిన కోరికలు నెరవేర్చే దైవం వాసవిమాత. దేవరకొండ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటారు. తొమ్మిది రోజులపాటు శరన్నవరాత్రి ఉత్సవాలు జరిపేందుకు ఏర్పాట్లు చేశాం. దేవాలయ కమిటీ ఐక్యంగా దేవాలయ అభివృద్ధితోపాటు దాతల సహకారంతో భక్తిశ్రద్ధలతో దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం. స్వర్ణరథంలో మాడవీధుల్లో అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తాం.

చీదెళ్ల వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్యసంఘం పట్టణ అధ్యక్షుడు

కనకదుర్గాకాలనీగా పిలుచునేలా....

(ఆంధ్రజ్యోతి-నార్కట్‌పల్లి)



నార్కట్‌పల్లిలోని 13వ వార్డులో దుర్గామాత మండపం

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలకేంద్రంలో 13ఏళ్లుగా దుర్గామాత ఉత్సవాలను నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నారు. ఓ నలుగురు భక్తులకు వచ్చిన ఆలోచన 15 మంది సభ్యులుగా ఏర్పడి 2012లో మొదలైన దుర్గామాత ఉత్సవాలకు నాందిపలికారు. 13వ వార్డులో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దీంతో కాలనీకి కనకదుర్గాకాలనీగా పిలుచుకునేలా చేసింది. తొలుత ఓ చిన్నస్థలంలో మండపంలో దుర్గామాత ప్రతిమను పెట్టి పూజలు చేసేవారు. తర్వాత ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, దాతల సహకారంతో వేదికతో పాటు పక్కా(షెడ్డు) మంటపాన్ని నిర్మించారు. ప్రతి ఏడూ చండీహోమాన్ని నిర్వహిస్తూ అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు. ఉత్సవ పూజలు ముగిసే వరకు కమిటీ సభ్యులు దీక్షాకంకణ బద్ధులై వ్యవహరిస్తారు.

గుండెపోటుతో తెలంగాణ ఉద్యమకారుడు మృతి



యాదగిరి(ఫైల్)

నార్కట్‌పల్లి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మట్టిపల్లి యాదగిరి(40) గుండెపోటుతో శనివారం రాత్రి మృతి చెందారు. గుండెనొప్పితో బాధపడుతున్న అతడిని ఆసుపత్రికి తరలించే లోపే మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో నార్కట్‌పల్లిలో చురుకైన ఉద్యమకారుడిగా యాదగిరి పనిచేశాడు. పోలీసుల కేసులు, లాఠీ దెబ్బలకు వెరవకుండా ప్రత్యేక పోరులో తన గళాన్ని యాదగిరి ధైర్యంగా విప్పారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా స్థానిక నల్లగొండ చౌరస్తా వద్ద హైమాస్ట్ లైట్ టవర్‌ను ఎక్కి తన నిరసనను తెలిపారు. యాదగిరికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా యాదగిరి మృతికి పలువురు నాయకులు, తెలంగాణా ఉద్యమకారులు సంతాపం తెలిపారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



శ్రీకాంత్‌రెడ్డి(ఫైల్)

తుర్కపల్లి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం చిన్నలక్ష్మాపూర్‌లో కుటుంబకలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ తక్యుద్దీన్, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నలక్ష్మాపూర్ గ్రామానికి చెందిన దూబల నర్సింహారెడ్డి కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి(40) 12 ఏళ్ల కిందట బొమ్మల రామారం మండలం ప్యారారం గ్రామానికి చెందిన చిమ్ముల లక్ష్మారెడ్డి కుమార్తె లహరితో పెళ్లి జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, కమారుడు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో శ్రీకాంత్‌రెడ్డి శుక్రవారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. రాత్రి ఇంటికి రాకపోవడంతో భార్య లహరి శనివారం తెల్లవారు జామున వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా శ్రీకాంత్‌రెడ్డి చెట్టుకు ఉరేసుకుని కనిపించాడు. తండ్రి నర్సింహారెడ్డి ఫిర్యాదుమేరకు ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కుషాయిగూడలో వివాహిత దారుణహత్య

● అనుమానంతో భార్యను హతమార్చిన భర్త



భార్యను హత్యచేసి పారిపోతున్న శంకర్, మంజుల(ఫైల్)

ఏఎస్‌రావునగర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కుషాయిగూడలో వివాహిత దారుణహత్యకు గురైంది. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త కత్తితో దాడి చేయగా అక్కడికక్కడే మృతిచెందింది. అణుపురం కాలనీలో శుక్రవారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడురుకు చెందిన బోడ శంకర్(40)కు ఇదే ప్రాంతం గోవిందాపురానికి చెందిన మంజుల(35)తో 20ఏళ్ల క్రితం వివాహమైంది. శంకర్‌కు ఇది రెండో వివాహం. అనంతరం జీవనోపాధి కోసం ముంబయికి భార్యను తీసుకొని శంకర్ వలసవెళ్లాడు. మేస్త్రీ పనిచేస్తూ జీవనం కొనసాగించారు. వీరికి కేవిన్, ప్రిన్స్ కుమారులున్నారు. కొన్నేళ్లపాటు దాంపత్య జీవితం సజావుగా సాగింది. భార్య ప్రవర్తనపై అనుమానంతో నిత్యం గొడవపడుతున్నాడు. శారీరకంగా, మానసికంగా వేధించేవాడు. రోజురోజుకూ వేధింపులు ఎక్కువై పోవడంతో ఈ నెల 14న ఏఎస్‌రావునగర్ అణుపురంలో నివాసముండే అక్కాబావలు రాణి, మల్లేష్ వద్దకు చిన్న కుమారుడిని తీసుకుని మంజుల వచ్చింది. ఇక భర్తతో ఉండలేనని, తనను ఎప్పుడో చంపేస్తాడని వారితో పాటు బంధువుల వద్ద వాపోయింది. ఆ తర్వాత శంకర్ కూడా ఇదేరోజు ఇక్కడికి వచ్చాడు. ఇద్దరికీ సర్ధిచెప్పారు. అలాగే శంకర్ కూడా సమీపంలో ఉంటున్న బంధువులను సంప్రదించి మంజులను మంచిగా చూసుకుంటానని నమ్మించాడు. శుక్రవారం రాత్రి మద్యం తాగిన శంకర్ మళ్లీ మంజులతో గొడవపడ్డాడు. అర్ధరాత్రి వంటింట్లో నిద్రిస్తున్న సమయంలో కత్తితో భార్య మెడపై పొడిచి బయట నుంచి తలుపులకు వేసి పారిపోయాడు. ఆమె అరుపులు విన్న కుటుంబీకులు ఆమె సోదరుడు భిక్షపతికి సమాచారం అందించారు. స్థానికులు కూడా ఈ విషయమై పోలీసులకు సమాచారమిచ్చారు. అప్పటికే ఆమె మృతి చెందగా ఘటనా స్థలానికి చేరుకున్న వారు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతురాలి బంధువుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సీసీ ఫుటేజీలో నిందితుడిని పారిపోవడాన్ని గమనించారు. త్వరలోనే పట్టుకుంటామని ఇన్‌స్పెక్టర్ ఎల్.భాస్కర్‌రెడ్డి తెలిపారు.

రెండు మృతదేహాలు లభ్యం

● ఒకరు చిన్నేటి వాగులో గల్లంతు ● మరొకరు బీబీనగర్ చెరువులో ఆత్మహత్య



గుండు నరేష్, సురేందర్(ఫైల్‌ఫొటోలు)

బీబీనగర్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో శనివారం రెండు మృతదేహాలు లభ్యమయ్యాయి. ఒకరు చిన్నేటివాగులో గురువారం గల్లంతు కాగా, మరొకరు శుక్రవారం ఉదయం బీబీనగర్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బీబీనగర్ మండలం గూడూరు శివారులో చిన్నేటివాగులో గల్లంతైన గండు నరేశ్ (23) మృత దేహం శనివారం పోలీసులకు లభ్యమైంది. హైదరాబాద్‌లోని నాంచారంలోని బాబానగర్‌కు చెందిన గండు నరేశ్ గురువారం మిత్రుడు సంతోష్‌తో కలిసి బీబీనగర్‌కు వచ్చి చిన్నేటి వాగు ప్రవాహాన్ని దాటే ప్రయత్నంలో గల్లంతైన విషయం విదితమే. అప్పటి నుంచి మృతదేహం కోసం ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం బీబీనగర్ మండలంలోని అన్నంపట్ల గ్రామ శివారులో మృతదేహాన్ని గుర్తించి వెలికి తీశారు.

● కాగా, హైదరాబాద్‌లోని రామంతాపూర్ ప్రగతినగర్‌లో నివాసం ఉండే బర్ల సురేందర్(36) శుక్రవారం ఉదయం బీబీనగర్ పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి ఎన్‌డీఆర్ఎఫ్ గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం ఉదయం అతడి మృతదేహం నీటిపై తేలుతూ కనిపించడంతో ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వెలికి తీశారు. రెండు మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ కొనసాగుతోందని సీఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.



నాగార్జునసాగర్ 24 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

కృష్ణమ్మ సవ్వడి

● సాగర్ 24 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

నాగార్జునసాగర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు 24 క్రస్ట్ గేట్ల ద్వారా శనివారం కూడా నీటి విడుదల కొనసాగింది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 587.20 అడుగులుగా (305.6242టీఎంసీలు) ఉంది. సాగర్ నుంచి కుడికాల్వ ద్వారా 9,500 క్యూసెక్కుల నీటిని, ఎడమకాల్వ ద్వారా 9,076 క్యూసెక్కులు, వరదకాల్వ ద్వారా 300 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 33,211 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400 క్యూసెక్కులు, 26 క్రస్ట్ గేట్లల్లో 24 గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి 1,87,344 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 2,41,831 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా, ఎగువ నుంచి 2,41,831 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతోంది.

కేతేపల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): మూసీ ప్రాజెక్టు నాలుగు క్రస్టుగేట్లతో వరద నీటి విడుదల కొనసాగుతుంది. వారంరోజులుగా హైదరాబాద్ నగరంతోపాటు మూసీ ఎగువ పరివాహక ప్రాంతాల్లో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు దిగువన గల మూసీ రిజర్వాయర్‌కు చేరుతుంది. దీంతో వారం రోజుల నుంచి మూసీ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో కొనసాగుతుంది. శనివారం సాయంత్రానికి ఎగువనుంచి 6791.62క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా అధికారులు ప్రాజెక్టు 2, 3, 4, 7, 10వ నెంబరు క్రస్టుగేట్లను ఒక్కోటి రెండు అడుగుల మేర ఎత్తి 7153.60 క్యూసెక్కుల వరద నీటిని దిగువ మూసీకి విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టకపోవడం, ప్రాజెక్టు నీటిమట్టం గరిష్ఠస్థాయికి చేరువలో ఉండడంతో ప్రాజెక్టు అధికారులు ఇన్‌ఫ్లోకు అనుగుణంగా ఎప్పటికప్పుడు క్రస్టుగేట్ల నిర్వహణను పెంచడం, తగ్గించడం చేస్తున్నారు. 645 అడుగులు(4.46 టీఎంసీ)ల నీటినిల్వ సామర్థ్యం గల మూసీ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 643.60అడుగులు(4.09టీఎంసీ)లుగా ఉంది. మరోవైపు ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ద్వారా ఆయకట్టుకు 624.78క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. .

మురుగునీరు వెళ్లేదెలా?

● యాదగిరి కొండచుట్టూ వాన నీటి కాల్వ అస్తవ్యస్తం ● పేరుకుపోయిన చెత్తాచెదారం ● వర్షం వస్తే పట్టణంలో వరదే!





మట్టితో మూసుకుపోయిన డ్రైనేజీ, నిలిచిన మురుగునీరు

యాదగిరిగుట్ట, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ ఆధ్యాత్మికక్షేత్రంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ దేవస్థానం ఖ్యాతిగడించింది. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా కొండచుట్టూ రింగ్ రోడ్డు నిర్మించి వర్షం నీరు (స్టాం వాటర్ డ్రైన్), మురుగు నీటికి వేర్వేరుగా డ్రైనేజీ కూడా నిర్మించారు. కానీ, భక్తులు వినియోగించే నీరు, వర్షపు నీరు సౌకర్యవంతంగా దిగువ ప్రాంతానికి తరలించేందుకు వైటీడీఏ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా వేర్వేరుగా అండర్ డ్రైనేజీ, స్టాం వాటర్ డ్రైన్‌ను నిర్మించింది. అయినా కొన్నిచోట్ల కాల్వలో నిలిచిన వర్షం నీరు పట్టణ వీధుల వెంట ప్రవహిస్తోంది. పర్యవేక్షణ కొరవడి డ్రైన్‌లో నీళ్లు ఎక్కడ నిలిచాయో గుర్తించేందుకు చొరవ చూపడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు.

రూ.13కోట్లతో ఐదు కిలోమీటర్ల మేర

కొండచుట్టూ సుమారు ఐదు కిలోమీటర్ల పైచిలుకు రింగ్ రోడ్డుకు ఇరువైపుల సుమారు రూ. 13కోట్లతో 3/3ఫీట్ల వెడల్పు, లోతున డ్రైనేజీ నిర్మించారు. మొదటి ఘాట్ రోడ్డు నుంచి ప్రస్తుతం బ్రిడ్జీ పనులు సాగుతున్న ప్రదేశం వరకు డ్రైనేజీ పూర్తిగా మట్టితో మూసుకుపోయింది. కొత్తగా నిర్మిస్తున్న బ్రిడ్జికింద డ్రైనేజీ వ్యవస్థ ఉందా? లేదా? అన్నట్టే ఉంది. డ్రైన్‌పైనే మొదటి ఘాట్ ప్రారంభంలో పోలీస్ అవుట్ పోస్టు నిర్మించారు. అక్కడినుంచి బ్రిడ్జీ ప్రదేశం మీదుగా రెండో ఘాట్ రోడ్డు వరకు సుమారు 500 మీటర్ల మేర పైకప్పు తొలగించగా, కొన్నిచోట్ల మట్టితో నిండిపోయింది. సమన్వయలోపంతో డ్రైన్ శుభ్రపరిచే బాధ్యత దేవస్థానం, వైటీడీఏ శాఖలు చేపట్టడంలేదు.

10 ఫీట్ల ఎత్తులో..

కొండచుట్టూ నిర్మించిన డ్రైనేజీలో రాళ్లు, చెతాచెదారం తొలగించకుండానే పైకప్పు వేసి ఫుట్‌పాత్‌గా మార్చారు. లోతట్టుగా ఉన్న చోటకు వర్షపు నీరు చేరి పట్టణంలో మున్సిపల్ రోడ్లపై రెండుమూడు రోజుల పాటు పారుతోంది. వైకుంఠద్వారం ఎదురుగా ఆంజనేయస్వామి ఆలయం వద్ద సుమారు 10ఫీట్ల ఎత్తులో నిర్మించిన రోడ్డుపై చేరిన వర్షపు నీరు పట్టణ రోడ్లపైనే కాక సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి మసీదు వరకు నిర్మించిన అండర్‌డ్రైన్‌లో నీరు నిలిచి ఉంటుంది. వర్షపు నీరు పట్టణ రోడ్లపైకి రాకుండా ప్రత్యేకంగా డ్రైన్ నిర్మించినప్పటికీ రోడ్లపైనే నీళ్లు పారుతున్నాయి. రింగ్ రోడ్డు, పట్టణ రోడ్డు గుండా ప్రయాణించే వాహనాదారులు, పాదచారులకు పూర్తి అసౌకర్యంగా ఉంది.

ప్రధాన సర్కిళ్ల గుండా స్టాం వాటర్ డ్రైన్

2022 మార్చి 28 ఆలయం ఉద్ఘాటన వరకు రోడ్ల పరిస్థితిపై అధికారులు, పట్టణ ప్రజలకు అవగాహన రాలేదు. కొండచుట్టూ యాదగిరిపల్లి రెవెన్యూ పరిధిలోని అభయాంజనేయ సర్కిల్ (వైకుంఠద్వారం), గాంధీనగర్, నల్లపోచమ్మ ఆలయం, ఊరకుంట, గరుడ సర్కిల్ (సెంట్రల్ పార్కింగ్), యాదర్షి సర్కిల్ (గండి చెరువు), యాదవనగర్, మొదటి ఘాట్ రోడ్డు కలుపుకొని నాలుగు లేన్ల రోడ్డుతోపాటు ఇరువైపుల పటిష్ఠ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మించారు. కానీ, ఈ వ్యవస్థ సమాంతరంగా నిర్మించకపోవడంతో వర్షపు నీరు వెళ్లేందుకు దారి సరిగాలేదు. వైకుంఠద్వారం వద్ద రాంగ్‌రూట్‌లో వెళ్లే మార్గంలో డ్రైనేజీ నిండి పట్టణ వీధులవెంట రోడ్లపైనే నీరుపారుతోంది. క్షేత్రానికి పడమర దిక్కునుంచి యాదర్షి సర్కిల్‌నుంచి గరుడ సర్కిల్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఎస్సీ కాలనీ మీదుగా వంగపల్లి చెరువులోకి డ్రైనేజీ నీరు వెళ్తోంది.

వర్షం నీరు నిలిచే అవకాశం లేదు

కాల్వలో వర్షం నీరు నిలిచేందుకు అవకాశమే లేదు. ఒకవేళ భక్తులు వదిలేసిన ప్రసాదాల కవర్లు ఇతర చెత్త, చెదారం పేరుకు పోయి ఉంటే మాత్రం శుభ్రం చేయిస్తాం. దేవస్థానం చేయాల్సిన పనులు మేం చేయాల్సి వస్తోంది. గతంలో సొంత నిధులతో శుభ్రం చేయించాం. అవసరం మేరకు మరోసారి పరిశీలించి శుభ్రం చేయిస్తాం. **ఎన్. శ్రీనివాస్, ఆర్అండ్‌బీ డీఈ, ఆలేరు**

ప్రపంచ శాస్త్రవేత్తల జాబితాలో..

విజ్ఞాన్ అధ్యాపకుడికి చోటు



ఎండీ రహమాన్‌ను అభినందిస్తున్న లావు రత్తయ్య

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి): యూఎస్‌ఏలోని కాలిఫోర్నియా ప్రాంతంలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో దేశ్‌ముఖి విజ్ఞాన్ యూనివర్సిటీలోని మెకానికల్ విభాగానికి చెందిన డాక్టర్ ఎండీ రహమాన్ ప్రపంచ టాప్ 2% శాస్త్రవేత్తల జాబితాలో నిలిచారని యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుబ్బారావు తెలిపారు. శనివారం ఆయన యూనివర్సిటీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ వారు ఆగస్టు 2025 సంవత్సరంవరకు ఉన్న ఉత్తమ సైంటిస్టుల డేటాను తీసుకోవడంతోపాటు స్టాండర్డ్ సైన్స్ మ్యాట్రిక్స్ క్లాసిఫికేషన్‌లో గల 44 సైంటిఫిక్ ఫీల్డ్స్, 174 సబ్‌ఫీల్డ్స్‌ను పరిగణనలోకి తీసుకుని ఈ ఫలితాలను వెల్లడించారని తెలిపారు. ఇందులో విజ్ఞాన్ యూనివర్సిటీకి చెందిన అధ్యాపకుడు డాక్టర్ ఎండీ రెహమాన్ ప్రచురించిన రీసెర్చ్ పేపర్లన్నింటినీ పరిగణనలోకి తీసుకుని వరల్డ్ టాప్ 2% సైంటిస్టుల్లో గుర్తించారని తెలిపారు. వీరితోపాటు వడ్లమూడి విజ్ఞాన్ క్యాంపస్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకి చెందిన ప్రొఫెసర్ అంబటి రంగారావు, డాక్టర్ కే.చంద్రశేఖర్, ఫార్మసీ డిపార్ట్‌మెంట్ టి.సుబ్బయ్యలు వరల్డ్ టాప్ 2% సైంటిస్టుల్లో నిలిచారని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రొఫెసర్లను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఆయా విభాగాల డీన్‌లు, అధిపతులు, సిబ్బంది అభినందించారు.

పెంచికల్‌దిన్న పీఏసీఎస్ చైర్మన్ సస్పెండ్

నేరేడుచర్ల, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌ను పదవి నుంచి తొలగిస్తూ జిల్లా సహకార సంఘం అధికారి పద్మ శనివారం ఉత్తర్వులిచ్చారు. సంఘం నిధులను సొంత అవసరాలకు వాడుకుంటూ ఉన్నతాధికారుల నోటీసులకు స్పందించకపోవడంతో సస్పెండ్ చేసినట్లు సంఘం సీఈవో వెంకన్న తెలిపారు. ఆయనతోపాటు సంఘం డైరక్టర్ వల్లంశెట్ల నారాయణను కూడా సస్పెండ్ చేసినట్లు తెలిపారు. సస్పెండ్ అయిన శ్రీకాంత్ స్థానంలో వైస్ చైర్మన్‌గా ఉన్న సిద్ధపంగ శ్రీనుకు చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

పులిచింతలలో కేఆర్ఎంబీ చైర్మన్

చింతలపాలెం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): చింతలపాలెం మండలంలోని పులిచింతల ప్రాజెక్టును శనివారం కృష్ణానది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్ బీపీ పాండే పరిశీలించారు. స్వచ్ఛ సేవా కార్యక్రమంలో భాగంగా డ్యాంపై సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. "నేను చెత్త వేయను, ఇతరులను చెత్త వేయనివ్వను, నా ప్రాంతంలో, నా గ్రామంలో, పని ప్రదేశంలో పరిశుభ్రత కోసం కృషి చేస్తా" అనే నినాదంతో ప్రతీ ఒక్కరు పని చేయాలన్నారు. అనంతరం జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆళ్ల గోపాలకృష్ణ, ఈఈ గుణకర్‌రావు, డీఈ వెంకట్ పాల్గొన్నారు.

పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలకు ఖండాంతర ఖ్యాతి

● హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.శ్యాంకోశి



టూరిజం సెంటర్‌ను పరిశీలిస్తున్న జస్టిస్ శ్యాంకోశి

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ చీరలకు ఖండాంతర ఖ్యాతి ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.శ్యాంకోశి కితాబిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లిని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రూరల్ టూరిజం సెంటర్ పరిశీలించి, మ్యూజియంలోని లీవ్‌టు క్లాత్ ప్రాసెసింగ్ యూనిట్ సందర్శించారు. చేనేత వస్త్ర తయారీ ప్రక్రియలను పరిశీలించారు. పోచంపల్లి చేనేత మగ్గంపై వస్త్ర తయారీని ఆయన స్వయంగా పరిశీలించి, పోచంపల్లి ఇక్కత్ డిజైన్లకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉందన్నారు. అనంతరం స్థానిక చేనేత సహకార సంఘాన్ని సందర్శించారు. కార్మికుల జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతకు అందించే పథకాలపై జిల్లా చేనేత, జౌళీ శాఖ ఏడీ శ్రీనివాస్‌రావును అడిగి తెలుసుకున్నారు. కార్మికుల కళాత్మక నైపుణ్యాన్ని ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళీశాఖ ఏడీ శ్రీనివాస్ రావు, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డి, తహసీల్దారు శ్రీనివాస్‌రెడ్డి, ఎంఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో పండుగ రద్దీ

● సెలవులకు ఇంటి బాట పట్టిన విద్యార్థులు



భువనగిరిలో బస్సుకోసం ప్రయాణికుల పాట్లు

భువనగిరి టౌన్, సూర్యాపేట, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): బస్సులలో దసరా సెలవుల రద్దీ పెరిగింది. పాఠశాలలకు పండుగ సెలవులు ప్రారంభంకావడంతో స్వగ్రామాలకు ప్రయాణాలు కట్టారు. దీంతో భువనగిరి, సూర్యాపేట బస్టాండ్లలో శనివారం ప్రయాణికుల రద్దీ కొనసాగింది. బస్సులు ఎక్కేందుకు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. అలాగే హాస్టల్, గురుకుల పాఠశాలల విద్యార్థులు ఇంటిబాట పట్టారు. కొంతమంది తల్లిదండ్రులు పిల్లలను బైకులపై తీసుకెళ్లగా, మరికొంత మంది బ్యాగులతో ఊరెళ్లేందుకు బస్టాండ్‌కు వచ్చారు. రహదారులపై కూడా పండుగ రద్దీతో ట్రాఫిక్ గణనీయంగా పెరిగింది.

హైవేపై దసరా సందడి

చౌటుప్పల్ రూరల్: విద్యా సంస్థలకు దసరా సెలవులు ప్రారంభం కావడం, ఆదివారం జరిగే బతుకమ్మ పండుగకుతోడు వీకెండ్ కావడంతో ప్రజలు అధికసంఖ్యలో రాజధాని నుంచి స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై శనివారం వాహనాల రద్దీ నెలకొంది. జాతీయ రహదారిపై అధికసంఖ్యలో వాహనాలు బారులుదీరి విజయవాడ వైపు బయలుదేరాయి. ప్రజలతో బస్టాండ్లు, ఆటోస్టాండ్‌లు కిటకిటలాడాయి. యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద ట్రాఫిక్ రద్దీ నెలకొంది. వాహనాలు బారులు దీరాయి. 16 గేట్లకు 9 గేట్ల ద్వారా వాహనాలను విజయవాడ వైపు పంపించారు.



సూర్యాపేట బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్యపూజలు





నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, జస్టిస్ కే.శరత్‌కు ఆశీర్వచనం అందజేస్తున్న అర్చకుడు

యాదగిరిగుట్ట, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి దివ్యక్షేత్రంలో శనివారం శాస్త్రోక్తంగా నిత్య పూజలు జరిగాయి. సుప్రభాతసేవతో స్వయంభువులను మేల్కొలిపిన అర్చకులు గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభువులను, సువర్ణ ప్రతిష్ఠామూర్తులను వేదమంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల నడుమ పంచామృతాలతో అభిషేకించి తులసీదళాలతో అర్చించారు. ప్రాకార మండపంలో సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో వైభవంగా చేపట్టారు. గజవాహన సేవలో ఊరేగించి విశ్వక్సేనుడి తొలిపూజలతో నిత్య తిరుకల్యాణోత్సవం ఆగమ శాస్త్రరీతిలో చేపట్టారు. పాతగుట్ట ఆలయంలో నిత్య కైంకర్యాలు వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ వైభవంగా నిర్వహించిన అర్చకులు సాయంత్రం వెండిజోడు సేవలు, సహస్రనామార్చనలు జరిపారు. శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామికి మహామండపంలో స్ఫటికమూర్తులకు నిత్యారాధనలు, యాగశాలలో నిత్య రుద్రహవన పూజలు శైవాగమ పద్ధతిలో కొనసాగాయి. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.9,15,946 ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కే.శరత్ గర్భాలయంలోని స్వయంభువులను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

దేవస్థానంలో టెండర్ల నిర్వహణ

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో టెండర్ల ప్రక్రియను అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నరసింహమూర్తి, డీఈవో దోర్భల భాస్కరశర్మ సమక్షంలో శనివారం ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. అధిక సంఖ్యలో టెండరుదారులు వేలంపాటలో పాల్గొనగా గతంకంటే తక్కువ రేటు వచ్చింది. సీల్డ్ టెండర్లు తెరిచినప్పటికీ రేటు ఆశాజనకంగా లేదు. పాతగుట్ట వాహన పార్కింగ్‌కు ఆరు టెండర్లు, కొండకింద గుండం వద్ద ఫొటో స్టూడియో 2, కొండకింద బస్టాండ్ ఎదురుగా 4 (18,49,53,56) దుకాణ సముదాయాలు, భువనగిరిలో 16వ దుకాణం, కొండపైన, కింద చెప్పులు, కొండకింద కొబ్బరికాయల నిర్వహణ, కొండపైన, కింద కార్తీక దీపారాధనలు తదితరాలకు టెండర్లు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవో గజ్వేల్లిరఘు, పర్యవేక్షకుడు యాస రాకేషరెడ్డి పాల్గొన్నారు.

మట్టపల్లిలో కొనసాగుతున్న పవిత్రోత్సవాలు

మఠంపల్లి: మట్టపల్లిక్షేత్రంలో పవిత్రోత్సవాల్లో ప్రధాన క్రతువైన సుదర్శన యంత్రస్థాపన శనివారం శాస్త్రోక్తంగా కొనసాగింది. రాత్రి అగ్ని ధ్యానం, పంచశయ్యాధివాసాలు, అష్ట మంగళ పంచాయుధ స్థాపన నిర్వహించారు. కార్యక్రమాలను యాజ్ఞికులు బొర్రా వాసుదేవ శర్మ, ఆలయ ధర్మకర్తలు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు నిర్వహించారు. ఈవో సిరికొండ నవీన్, అర్చకులు తుమాటిశ్రీనివాసాచార్యులు, కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

మొగి పురుగు నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

గరిడేపల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): వరిలో మొగి పురుగు నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని భారతీయ వరి పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సీహెచ్. పద్మావతి అన్నారు. శనివారం మండల పరిధిలోని గడ్డిపల్లి కేవీకేలో మొగి పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగాకర్షక బుట్టల వినియోగం ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో కేవీకే ఇన్‌చార్జి శాస్త్రవేత్త డి.నరేష్, ఏ.కిరణ్, డి.ఆదర్శ్ పాల్గొన్నారు.

నాగారం: రైతులకు తక్కువ ధరలో నాణ్యమైన విత్తనాలను అందించాలనే సంకల్పంతో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన విత్తనోత్పత్తి పథకంలో భాగంగా మండలంలోని నాగారం, వర్ధమానుకోట గ్రామంలో సాగుచేసిన వరి, పెసర పంటలను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్తలు పరిశీలించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు జి.స్వాతి, ఎన్.నలిని, ఏవో కృష్ణకాంత్, ఏఈవోలు సాయిరాజు, బి.సంధ్య, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



లింగాకర్షక బుట్టలపై అవగాహన కల్పిస్తున్న సీహెచ్ పద్మావతి

మఠంపల్లి: నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి సాధించవచ్చని జయశంకర్ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్త సంధ్యారాణి సూచించారు. మండల పరిధిలోని కొండాపురం, చిలుకూరు, ఆచార్యులగూడెం, దూదియాతండాలో వరి పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏవో శ్రీధర్, ఏఈవోలు శిరీష, చంద్రశేఖర్, త్రివేణి, రైతులు పాల్గొన్నారు.

యూరియా కోసం పడిగాపులు



అర్వపల్లిలో యూరియా కోసం ఆందోళన నిర్వహిస్తున్న రైతులు

అర్వపల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): యూరియాకోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. సమయానికి యూరియా రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. శనివారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి పీఏసీఎస్ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో రైతులు ఉదయం 4గంటల నుంచే యూరియాకోసం ఎదురు చూశారు. 800 బస్తాల యూరియా రావడంతో ఒక్కసారిగా రైతులు ఎగబడ్డారు. యూరియా సరిపడా ఇవ్వాలని ఆందోళకు దిగారు. ఎస్ఐ సైదులు, ఏఎస్ఐ రాంకోటి, తహసీల్దార్ శ్రీకాంత్, ఏవో గణేష్, ఏఈవో సత్యం రైతులకు క్యూలైన్ ఏర్పాటు చేసి మధ్యాహ్నంవరకు రశీదులు ఇచ్చారు. ఒక్కో రైతుకు బస్తా యూరియా అందజేశారు.

సీఐ పర్యవేక్షణలో యూరియా పంపిణీ

నిడమనూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): నిడమనూరు మండలకేంద్రంలోని పీఏసీఎస్ గోదాము వద్ద హాలియా సీఐ సతీష్‌రెడ్డి పర్యవేక్షణలో రెండు రోజులుగా రైతులకు యూరియాను పంపిణీ చేస్తున్నారు. యూరియా అందడం లేదని ఆగ్రహిస్తున్న రైతులు నిత్యం ధర్నా చేస్తున్న నేపథ్యంలో సీఐ దగ్గరుండి క్యూలైన్‌లో ఉంటున్న ప్రతీ రైతుకు రెండు బస్తాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సొసైటీలోని కొందరు సిబ్బంది యూరియాను పక్కదారి పట్టిస్తున్నారని రైతుల నుంచి ఆరోపణలు వస్తున్న తరుణంలో సక్రమంగా సరఫరా చేసేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. మార్కెట్ యార్డులో ముందుగా టోకెన్లు ఇచ్చి గోదాము వద్ద యూరియాను పంపిణీ చేస్తున్నారు. శనివారం సొసైటీకి ఒక లోడు 20 మెట్రిక్ టన్నులు(444) బస్తాల యూరియా వచ్చింది. తెల్లవారుజామునుంచే రైతులు అధిక సంఖ్యలో యూరియాకోసం సొసైటీకి చేరుకున్నారు. పంపిణీ ఏర్పాట్లను సీఐ సతీష్‌రెడ్డి కట్టుదిట్టం చేసి ముందురోజు టోకెన్లు ఉన్న రైతులకు ముందుగా సరఫరాచేశారు. క్యూలైన్‌లో ఉన్న రైతులకు పద్ధతి ప్రకారం రెండు బస్తాల చొప్పున పంపిణీ చేయించారు. మిగిలిన రైతులకు టోకెన్లు ఇచ్చి మరుసటి రోజు యూరియా లోడు రాగానే సక్రమంగా పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో సొసైటీ సీఈవో బుచ్చాల జానయ్య, ఏఈవో దండెం విజయచంద్ర, హెచ్‌సీ కుంచం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఉద్యమించాలి

సూర్యాపేటరూరల్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సంస్థలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలిసికట్టుగా ఉద్యమించి పరిష్కరించుకోవాలని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 రాష్ట్ర అధ్యక్షుడు వేమునూరు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం జనగాం క్రాస్ రోడ్డులో నిర్వహించిన తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు. పదోన్నతులు కల్పించాలని డిమాండ్‌చేశారు. ముందుగా ద్విచక్ర వాహనాలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యాపేట డిస్కం అధ్యక్షుడు వేణు, కార్యదర్శి సాయిబాబు, రాష్ట్ర నాయకులు రాజేంద్ర, వరప్రసాద్, జనార్ధన్‌రెడ్డి, ఎస్.వెంకన్న, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

CLASSIFIEDS

AYURVEDAM
★ లైంగిక సమస్యలతో బాధపడుతున్నారా? అంగస్తంభన లేకపోవడం, ఎక్కువ సేపు చేయలేక పోవడం, టైమింగ్, లావుగా, ధృడంగా, బలంగా ఉండుటకు మూలికా ఔషధం, వయసు పైబడినవారు వాడవచ్చు: 81067 89509.
AJY_219189

PROPERTY FOR SALE
★ Plot for Sale @ Panthangi AP NAGAR, Choutuppal After Toll Plaza 600 sq.yds, East Facing. M: 9390801915
AJH-3056

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

4 Lines CLASSIFIED
NLG+SRPT+YGT (3Dist)
210/- Only
Extra Line 45/- Only
For Ads Contact :
NALGONDA DIST 9985413656 9985413365
SURYAPET DIST 9703618713, 9985401015
YADADRI BHONGIRI DIST 8885995946

పెద్ది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

కట్టంగూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): కట్టంగూరులోని ఇందిరమ్మ కాలనీకి చెందిన ఆకుల ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. పెద్ది ఫౌండేషన్ చైర్మన్ పెద్ది బాలనర్సింహ శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోగుల నర్సింహ, నోముల వెంకటేశ్వర్లు, అంతటి శ్రీను, రెడ్డిపల్లి మనోహర్, పోగుల అంజయ్య, పోగుల సైదులు, ఎరకల మల్లేష్, అంతటి గణేష్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా భరత్



శాలిగౌరారం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన వేముల భరత్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ పార్టీ ఆలోచనలు, సిద్ధాంతాలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.



స్టడీ మెటీరియల్ అందజేత

కనగల్, సెప్టెంబరు 20: (ఆంధ్రజ్యోతి) మండలంలోని చినమాదారం గ్రామ హైస్కూల్ విద్యార్థులకు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ ఎంపిక కోసం అవసరమైన స్టడీ మెటీరియల్‌ను పల్‌రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పల్‌రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పల్‌రెడ్డి రాంరెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా స్థిరపడాలన్నారు. పాఠశాల ప్లే గ్రౌండ్‌లోని గుంతల్లో ఎర్రమట్టి పోసి చదును చేసి విద్యార్థులు ఆడుకునేందుకు సిద్ధం చేయించారు. బతుకమ్మ పండుగ వేడుకల్లో భాగంగా విద్యార్థులు చక్కగా ఆడి పాడారు. కార్యక్రమంలో ఎంఈవో పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘షాదీఖానా’లో నిఖా జరిగేదెన్నడో?


షాదీఖానా భవనం

- పదిహేనేళ్లుగా నిరుపయోగం
- ఆవరణంతా పిచ్చి చెట్లకు ఆలవాలం
- పనుల పూర్తికి రూ.15లక్షలతో ప్రతిపాదనలు

నార్కట్‌పల్లి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అది ముస్లిం, మైనార్టీ సామాజిక వర్గానికి సంబంధించి నార్కట్‌పల్లి మండలకేంద్రంలో నిర్మించిన షాదీఖానా భవనం. వేలాది రూపాయలు వెచ్చించి వెచ్చించి ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్‌లో తమ పిల్లల 'నిఖా' వేడుకలు జరిపించే ఆర్థిక స్థోమత లేని ముస్లిం కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని వారి విజ్ఞప్తి మేరకు టీడీపీ ప్రభుత్వ హయాంలో షాదీఖానా భవనం మంజూరు చేశారు. అనంతరం కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల హయాంలో కొద్దిగా పనులు సాగాయి. నిధులు సరిపోకపోవడంతో నేటికీ అసంపూర్తిగానే మిగిలింది. కానీ ఆశ్చర్యమేమిటంటే భవనం ప్రారంభానికి ముందే వసతుల లేమి మధ్యే ఈ షాదీఖానాలో ఒకే ఒక వివాహ వేడుక జరిగింది. ఒకే భవనంలో నిఖా, భోజన హాల్ ఉండటంతో అసౌకర్యంగా మారింది. దీంతో గత బీఆర్ఎస్ హయాంలో మాజీ ఎమ్మెల్యే లింగయ్య చొరవతో భోజన షెడ్డు నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరు చేశారు. అయితే బిల్లులు మంజూరులో జరుగుతున్న జాప్యంతో పాటు మంజూరైన నిధులు సరిపోకపోవడంతో షెడ్డు నిర్మాణ పనులను కాంట్రాక్టర్ అసంపూర్తిగా వదిలేశాడు. ప్రస్తుతం ఈ భవనం ఆలనాపాలనా పట్టించుకునే వారు లేకపోవడంతో ఆవరణ అంతా పిచ్చిమొక్కలకు ఆలవాలమైంది. నాణ్యతా లోపంతో ప్రహరీ గోడ కూలే దశకు చేరింది. నిర్వహణ లేక నిరుపయోగంగా ఉండటంతో షాదీఖానా భవనం అక్కడక్కడా మరమ్మతులకు గురవుతోంది. షాదీఖానాను పూర్తిచేసి నిఖా చేసేందుకు వీ లుగా వాడుకలోకి తేవాలని పలువురు ముస్లిం మైనార్టీ కుటుంబాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం



అసంపూర్తిగా మిగిలిన షాదీఖానా భవనం పూర్తి చేయాలని ఆరు నెలల క్రితం మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీరేశాన్ని కోరాం. షాదీఖానా నిరుపయోగంగా ఉన్న పరిస్థితులను ఇంకా కల్పించాల్సిన వసతుల వివరాలను తెలియజేశాం. ఈ భవనాన్ని పూర్తిచేస్తే ముస్లిం, మైనార్టీల్లో కొంతమందైనా ఇందులో నిఖా వేడుకలు చేస్తారని చెప్పాం. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత పీఆర్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి భవనం పూర్తి కావడానికి అంచనా ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు.

\- ఎస్‌కే సమద్, నార్కట్‌పల్లి

రూ.15లక్షలకు ప్రతిపాదనలు పంపాం



మండలకేంద్రంలోని షాదీఖానా భవనం పనులు పూర్తిచేయడానికి కావాల్సిన అంచనా ప్రతిపాదనలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సుమారు రూ.15లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపాం. షెడ్డులో ఇంకా ఫ్లోరింగ్ బండలు, అదనపు టాయ్‌లెట్ బ్లాక్, షాదీఖానా భవనానికి పెయింటింగ్, విద్యుత్ సౌకర్యం వంటి పనులు చేయాల్సి ఉంది. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభించి షాదీఖానాను వాడుకలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తాం.

\- మహేష్, పీఆర్ డీఈఈనార్కట్‌పల్లి

ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా యాకుబ్‌నాయక్

నల్లగొండ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఎంపీడీవోల సంఘం జిల్లా కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల అధికారిగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డి.శ్రీనివాసరావు వ్యవహరించారు. జిల్లా అధ్యక్షుడిగా బి.యాకుబ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా బి.యాదగిరి, ఉపాధ్యక్షులుగా జ్యోతి లక్ష్మి, కోశాధికారిగా ఎస్ఆర్‌కె.శర్మ, కార్యవర్గ సభ్యులుగా జె.వెంకటేశ్వర్ రావు, నవీన్, జయలక్ష్మి ఎన్నికయ్యారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాదగిరి



చండూరు రూరల్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఎంపీడీవోల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి.యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి. శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం ఎన్నికల్లో ఆయన ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా బి.యాకూబ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా బి. యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలి

మునుగోడు రూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఈనెల 23వ తేదీన మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించే మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలని మండలంలోని పులిపలుపుల, గూడపూర్ గ్రామాల్లో చేయూత, పెన్షన్‌దారులు, దివ్యాంగుల గ్రామ సమావేశాలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పందుల అంజయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమార్పీఎస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి శంకర్‌మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈనెల 23న మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో పీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేయుచున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని పెన్షన్‌దారులందరూ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో చేయూత, పెన్షన్ దారులు, వికలాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి


శ్రీనివాస్‌గౌడ్, కృష్ణ

నల్లగొండరూరల్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): విద్యారంగంలో, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీపీఆర్టీయూ నల్లగొండ మండల అధ్యక్షుడు వీరమల్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం అర్బన్ కమిటీని ఎన్నుకున్నారు. నల్లగొండ అర్బన్‌శాఖ అధ్యక్షుడిగా వీరమల్ల శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శిగా కృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారంతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కాలమ్ నారాయణరెడ్డి, ప్రధానకార్యదర్శి మేకల జాన్‌రెడ్డి, నాయకులు బూరుగు లింగయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు

నాంపల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంధం మోహన్‌రావు అన్నారు. శనివారం నాంపల్లి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టూడెంట్ కౌన్సిలింగ్ గదిని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువు, పరీక్షల పట్ల ఎటువంటి ఒత్తిడికి గురికావద్దన్నారు. ప్రశాంత వాతావరణంలో చదువుకోవాలని కోరారు. విద్యార్థులు ఎమైన సమస్యలుంటే స్టూడెంట్ కౌన్సిలర్‌ల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతీరోజు విధిగా కళాశాలకు హాజరై మంచి మార్కులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్‌లు రజనీకాంత్, సృజన్‌కుమార్, అధ్యాపకులు వెంకన్న, శ్రీనివాస్, ముత్యాలు, శిరీష, లోకేష్, మహేశ్వర్‌రెడ్డి, రజియాబేగం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

రామగిరి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత మనోభావాలు దెబ్బతీసే విధంగా అవహేళన చేయడంతో పాటు పరుష పదజాలంతో దుర్భాషలు చేసిన నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డిపై చర్యలు తీసుకోవాలని రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు సమాచార హక్కు మానవ హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు కన్నెకంటి క్రాంతి కుమార్ తెలిపారు. భూమికి సంబంధించిన విషయమై తాను ఫిర్యాదు చేసిన పై వ్యక్తిపై కేసు నమోదు చేయకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా తన సెల్‌ను గుంజుకొని డేటాని మొత్తం తొలగించి నానా దుర్భాషలు ఆడాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

శరన్నవరాత్రుల ఉత్సవాల కరపత్రం విడుదల

నకిరేకల్, సెప్టెంబర్ 20, (ఆంధ్రజ్యోతి): నకిరేకల్‌లోని షిర్డీసాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి కరపత్రాన్ని శనివారం విడుదల చేశారు. ఈ నెల 21వ తేదీ నుంచి ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి ఉప్పల వెంకటరమణ, సభ్యులు తొనుపునూరి రాంబాబు, బండారు వేణుగోపాల్, వలిశెట్టి భిక్షం, జొర్రీగల శ్రీనివాస్, పిల్లలమర్రి సునిత, వలిశెట్టి స్వప్న, దాచపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవంగా బతుకమ్మ వేడుకలు


సాందీప్ హైస్కూల్‌లో బతుకమ్మ వేడుకలు

నల్లగొండటౌన్, చండూరు, శాలిగౌరారం, కేతేపల్లి, కట్టంగూరు, నకిరేకల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులను ధరించి వివిధ రకాల పువ్వులతో రంగురంగుల బతుకమ్మలను తయారు చేసి ఆటపాటలతో కనువిందు చేశారు. తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పేలా ప్రతి ఒక్క పండగను విద్యార్థులకు తెలిసేలా చేస్తూ పాఠశాలలో అన్ని రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పకృతి పూలతో రంగురంగుల బతుకమ్మ పేర్చి ఆటపాటలతో అలరించారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

నల్లగొండ పట్టణంలోని వివిధ పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చర్లపల్లి సమీపంలోని ఓక్రీ పాఠశాలలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి హనుమంతరెడ్డి, డైరక్టర్స్ గడ్డం మంగారెడ్డి, వై.సునీల్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల సాందీప్ హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● చండూరులోని సన్‌షైన్ పాఠశాల, గాంధీజీ పాఠశాల, కృష్ణవేణి పాఠశాల, గీతా విద్యాలయం, మరియానికేతన్ పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయినులతో కలిసి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, కోడి వెంకన్న, పోలోజు నర్సింహచారి, చంద్రశేఖర్, వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● శాలిగౌరారం మండలకేంద్రంలోని జేఎంజే ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి పంతంగి జానయ్య, ప్రిన్సిపాల్ వెంగిళి జానయ్య, ఉపాధ్యాయులు కొయ్యడ శివశంకర్, అబ్దుల్ సలాం, రాజాలు, యాదయ్య, రాజగోపాల్, గాజుల రమేష్, డెంకల వెంకటమ్మ, సువర్ణ, ఉమా, నాగలక్ష్మి, సత్యవతి, మౌనిక, మాధవి, పావని, జయంతి, చైతన్య పాల్గొన్నారు.


శాలిగౌరారంలోని జేఎంజే ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో బతుకమ్మల ప్రదర్శన


వీవీఎం ఉద్దీపన పాఠశాలలో పాల్గొన్న వేముల పుష్ప, విద్యార్థినులు

● కేతేపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో గల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. మండలంలోని కొర్లపహాడ్ ఆదర్శ పాఠశాల, చెరుకుపల్లి కస్తూర్బా పాఠశాల, మండల కేంద్రం కేతేపల్లిలోని డీపాల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఆయా వేడుకల్లో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ మమత, వసంత, ఫాదర్ షాజూ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

● కట్టంగూరులోని సాందీపని పాఠశాలలో చిన్నారులు బతుకమ్మ ఆడి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పోగుల రాములు, ఉపాధ్యాయులు యాదగిరి, నిమ్మనగోటి ప్రసాద్, రేణుక, పద్మ, ఆకాంక్ష, శిరీష, విజయలక్ష్మి పాల్గొన్నారు.

● నకిరేకల్‌లోని వీవీఎం ఉద్దీపన పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి, గాయకురాలు పుష్ప బతుకమ్మ వేడుకల్లో పాల్గొని విద్యార్థినులతో ఆడిపాడారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ చెవుగోని రజిత, మర్రూరు మాజీ సర్పంచ్ వలిశెట్టి స్వప్న, పాఠశాల కరస్పాండెంట్ గంగాధర భద్రయ్య, ఉద్దీపన ఫౌండేషన్ కోఆర్డినేటర్ సతీష్, పాఠశాల అబ్జర్వర్ రామకృష్ణ, హెచ్ఎం రామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించాలి

నల్లగొండరూరల్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): మీసేవ కేంద్రాలకు వచ్చిన కస్టమర్లకు మెరుగైన సేవలందించాలని నల్లగొండ తహసీల్దార్ కొత్తపల్లి పరశురాం అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో శనివారం పట్టణంలోని మీసేవ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల్లో మార్పులు జరిగినట్లు తెలిపారు. 2018 తర్వాత కుల ధ్రువీకరణ పత్రం పొందిన వారు మరల కావాల్సి ఉంటే నేరుగా మీసేవ కేంద్రంలో గత అప్లికేషన్ నెంబరుతో గాని, ఆధార్ నెంబరుతో కాని ధ్రువీకరించి నేరుగా పొందే విధంగా ప్రభుత్వం సర్వీసును తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు కోసం కావాల్సిన ధ్రువీకరణ పత్రాలను పొందటానికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులువైన మార్గాల ద్వారా అందించే విధంగా సర్వీసులను తీసుకువచ్చినట్లు తెలిపారు. అనంతరం మీసేవ ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. సమావేశంలో పట్టణంలోని మీసేవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

స్పాట్ బిల్లింగ్ కార్మికుల
సమస్యలను పరిష్కరించాలి

చిట్యాల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎస్‌పీడీసీఎల్)లో పనిచేసే స్పాట్ బిల్లింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం చిట్యాల మండల నాయకుడు జడల అనిల్ డిమాండ్ చేశారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన ధర్నాకు వెళ్లకుండా స్థానిక స్పాట్‌బిల్లింగ్ కార్మికులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం నెలకు రూ.5 వేలు ఇచ్చి ప్రభుత్వం తమతో వెట్టిచాకిరి చేయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు సెమీ స్కిల్డ్ ఆర్డర్ కాపీని ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే విధులు బహిష్కరిస్తామని వారు హెచ్చరించారు. పోలీసులు అరెస్ట్ చేసినవారిలో బత్తుల చంద్రశేఖర్, సిలివేరు బాలకృష్ణ, పాకాల మురళి, వెంకటాచారి, మండల శ్రీకాంత్, చిరబోయిన మధుకర్ తదితరులు ఉన్నారు.

చండీఘడ్ తరలివెళ్లిన సీపీఐ నాయకులు

నల్లగొండరూరల్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 25వ జాతీయ మహాసభలు ఈ నె 21 నుంచి 25వ తేదీ వరకు చండీఘడ్‌లో జరగనున్న సభకు నల్లగొండ జిల్లా నుంచి ఎంపికైన ప్రతినిధులు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్‌రెడ్డి, లొడంగి శ్రవణ్‌కుమార్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ జాతీయ మహాసభలకు దేశం నుంచి ఎంపికైన ప్రతినిధులతో పాటు ప్రపంచం దేశాల నుంచి కమ్యూనిస్టు పార్టీకి చెందిన నాయకులు జాతీయ మహాసభలకు రానున్నట్లు తెలిపారు. దేశంలో పార్టీని బలం బలోపేతం చేయడంతో పాటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు పోరాట కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.

వైభవంగా శివపార్వతుల మాస కల్యాణం

నార్కట్‌పల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండలంలోని గోపలాయపల్లి శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం గుట్టపై పార్వతీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం శివపార్వతుల మాస కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. గుట్టపై ఉన్న వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కల్యాణ వేడుకను చూసేందుకు భక్తులు అధికసంఖ్యలో వచ్చారు. దోసపాటి విష్ణు దాతగా భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, ఈవో చిట్టేడి వెంకట్‌రెడ్డి, భక్తులు గుత్తా కృష్ణారెడ్డి, రేగట్టె గోపాల్‌రెడ్డి దంపతులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

చండూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ పథకం కింద ఆరోగ్య శిబిరాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని యునానీ ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య కోరారు. మహిళలకు బీపీ, షుగర్, స్ర్కీనింగ్, నోటి క్యాన్సర్, బెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, మోకాళ్ల నొప్పులు, కిడ్నీలలో రాళ్లు, ఇతర జబ్బులతో బాధపడుతున్న వారికి శనివారం చండూరులో పీహెచ్‌సీ ఆవరణలో పరీక్షలు నిర్వహించారు.

పుష్కరఘాట్‌లో చెత్తాచెదారం తొలగింపు

కనగల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కనగల్ మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ పుష్కరఘాట్ వద్ద బీజేపీ నాయకులు చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజును పురస్కరించుకుని శనివారం సేవా పక్వాడ్‌లో భాగంగా శ్రమదానం చేశారు. పుష్కరఘాట్ వద్ద పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో నాయకులు పిండి పాపిరెడ్డి, తిరందాసు కనకయ్య, పంతంగి సైదులగౌడ్, పులకరం బిక్షం, నకిరేకంటి శంకర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, నీలకంఠం వెంకన్న, దాసరి వెంకన్న, సైదులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పింఛన్లు పెంచాలి


చిట్యాల: వెలిమినేడులో ధర్నా నిర్వహిస్తున్న వీహెచ్‌పీఎస్ నాయకులు

చిట్యాలరూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆసరా పింఛన్‌లను పెంచాలని డిమాండ్ చేస్తూ మండలంలోని వెలిమినేడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం ఎంఆర్పీఎస్, వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో పింఛన్‌దారులు ధర్నా నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్‌పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మంకాల శ్రీను, వీహెచ్‌పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అరూరి స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పింఛన్లను పెంచుతామని హామీ ఇచ్చిందని, పింఛన్‌దారులు ఓటు వేసి గెలిపించి అధికారం అప్పగిస్తే నేటి వరకు కూడా పింఛన్‌లను పెంచలేదన్నారు. రూ.2016 ఉన్న పింఛన్‌ను రూ. 4016, వికలాంగులకు రూ.6016 ఇస్తామని చెప్పి 22 నెలలైనా కూడా పెంచకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్‌లను పెంచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చిన్నం రాజుయాదవ్, అంతటి అంజనేయులు, మంకాల లక్ష్మమ్మ, బుట్టి యశోద, తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: వికలాంగులకు చేయూత పింఛన్ వెంటనే పెంచాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి బట్ట శ్రీను మాదిగ డిమాండ్ చేశారు. శనివారం శాలిగౌరారం మండలంలోని శాలిగౌరారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి వికలాంగులు చేయూత పెన్షన్‌ను పెంచాలని ధర్నా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో హామీ ఇచ్చిన ప్రకారం పింఛన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ధర్నాలో బట్ట చిన సైదులు, చిత్తలూరు జీడికల్లు, కర్నాటి వెంకటేశ్వర్లు, కర్నాటి నాగయ్య, బండారు రాములు, బండారు యాదయ్య, పుల్లూరి రాములు, గుండ్ల రాములు, బట్ట యాదమ్మ, మొలుగూరి మణమ్మ, బట్ట బుచ్చమ్మ, సోమమ్మ, మాంకాలమ్మ, గుండ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



డైట్‌లో ఏమిటీ రచ్చ?

(5వ పేజీ తరువాయి)

విచారణ నిర్వహిస్తున్న ఎంఈవోకు గతంలో ఓ విషయంలో అండగా నిలిచారని, ఆమెనే విచారణకు నియమిస్తే నిజం ఎలా తేలుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. విచారణ నిర్వహించే మరొకరిపై గతంలో ఉన్న కేసును తిరగదోడుతామనే బెదిరింపులు వచ్చాయని, వీరిద్దరు విచారణ నిర్వహిస్తే నిజాలు బయటికి రావని పలువురు పేర్కొంటున్నారు. విచారణ అధికారులను మార్చి డైట్ కళాశాల విద్యార్థుల సమక్షంలో బహిరంగ విచారణ నిర్వహిస్తే సదరు ఉపాధ్యాయుడు వ్యవహరించిన తీరు బయటికి వస్తుందని, బాధిత విద్యార్థికి న్యాయం జరుగుతుందని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూడవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాల్సి ఉపాధ్యాయులు, భవిష్యత్తులో ఉపాధ్యాయులుగా మారాల్సిన విద్యార్థులతో ఇలా వ్యవహరించిన తీరు జిల్లా అంతటా చర్చనీయాంశం కాగా, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదనకు గురవుతున్నారు. అంతేగాక ఈ ఘటన విద్యాశాఖలోని లోపాలను బహిర్గతం చేస్తోందనే విమర్శలు కూడా వినవస్తున్నాయి.

త్వరగా నివేదిక వచ్చేలా చూస్తా


డైట్ పాఠశాలలో జరిగిన ఘటనపై విచారణ కొనసాగుతోంది. వారం పది రోజుల్లో తుది నివేదిక వచ్చేలా ఆదేశాలు ఇచ్చాం. విచారణపై నియమించిన ఎంఈవో, ప్రిన్సిపాల్ కళాశాలలో విచారణను చేపడుతున్నారు. వారు త్వరగా నివేదిక ఇవ్వనున్నారు. విద్యార్థినులకు డైట్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి సక్రమమైన బోధన అందేలా చర్యలు తీసుకుంటాం. జూలైలో సంఘటన జరిగినట్లు ఆరోపణలు వచ్చినందున సమగ్రంగా విచారణ చేపట్టేందుకు తగిన ఆదేశాలు ఇచ్చాం.

\- బొల్లారం భిక్షపతి, డీఈవో

మౌలిక సదుపాయాలు కల్పించాలి

నల్లగొండటౌన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పెట్రోల్ బంకుల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం డీలర్ల బాధ్యత అని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. పట్టణంలోని పలు పెట్రోల్ బంకులను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ కొన్ని పెట్రోల్ బంకుల్లో ఎయిర్ మిషన్ పని చేయటం లేదని, మంచినీళ్లు కూడా ఉండటం లేదని, టాయిలెట్లు శుభ్రంగా ఉండటం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలోనే నల్లగొండలో పెట్రోల్ బంకులను తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులు తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట పలువురు అధికారులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 30.0
కనిష్ఠం 23.0
ANDHRAJYOTHY
నల్లగొండ
5
ఆదివారం 21 సెప్టెంబరు 2025



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	587.20 (305.6242)	2,41,831	2,41,831
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.60 (4.09)	6,791.62	7,838.65
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	172.209 (41.5360)	2,20,342	2,12,618

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.240

నేడు ఎంగిలిపువ్వు బతుకమ్మ




నల్లగొండ కల్చరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మహిళలు వైభవంగా నిర్వహించే ఎంగిలిపువ్వు బతుకమ్మ పండుగ కోసం జిల్లా ముస్తాబైంది. జిల్లా కేంద్రంలోని వల్లభరావు చెరువు, తదితర ప్రాంతాల్లో వేడుకల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. చెరువు కట్టపై లైటింగ్, బారీకేడ్లను ఏర్పాటుచేస్తున్నారు. బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు మహిళలు చెరువులోకి దిగకుండా సిబ్బందిని ఏర్పాటు చేశారు.

బతుకమ్మ,బతుకమ్మ **ఉయ్యాలో** వివరాలు 6లో

సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నల్లగొండ టౌన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆడబిడ్డలందరికీ ఎంగిలి పూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకృతినే దైవంగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను ఆటపాటలతో, ఆనందోత్సాహాల నడుమ నిర్వహించాలన్నారు. ప్రజల జీవితాల్లో బతుకమ్మ పండుగ వెలుగులు నింపాలని ఆకాక్షించారు.

ఆడబిడ్డలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తున్న బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలందరికీ శుభాకాంక్షలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదలచేశారు. ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఎంగిలి పూలబతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మ వరకు తీరొక్క పూలతో ప్రకృతినే దైవంగా పూజించే గొప్ప పండుగ అని తెలిపారు. తరతరాలుగా మహిళా సామూహిక శక్తికి, ఐక్యతకు దర్పణం బతుకమ్మ అని అన్నారు. రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమానికి బతుకమ్మ వేదికగా నిలిచిందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మహిళల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపట్టిందన్నారు.



జిల్లా కేంద్రమైన నల్లగొండలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో తాజాగా వెలుగుచూసిన ఘటనపై పలు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. డైట్ కళాశాల విద్యార్థినితో అదే ఆవరణలోని పాఠశాల ఉపాధ్యాయుడు అభ్యంతరకరంగా ప్రవర్తించినట్టు వెలుగుచూడటంతో దీనిపై విచారణకు నల్లగొండ ఎంఈవో, డైట్ కళాశాల ప్రిన్సిపాల్‌ను డీఈవో నియమించారు. అయితే ఈ వ్యవహారాన్ని మమా అనిపించేందుకే వీరిని నియమించారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ):

డైట్‌లో ఏమిటీ రచ్చ?

- విచారణపై పలు అనుమానాలు
- ఉపాధ్యాయుడిని కాపాడే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణలు
- విచారణ అధికారులను మార్చాలని డిమాండ్

నల్లగొండ డైట్ కళాశాలకు ఏళ్లుగా మంచి పేరుంది. కాగా, ఇటీవల జరిగిన సంఘటనతో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. గత జూలై మాసంలో డైట్‌లో ఓ డీఈడీ విద్యార్థితో కళాశాల ఆవరణలోని పాఠశాల ఉపాధ్యాయుడు వ్యవహరించిన తీరు ఆలస్యంగా వెలుగుచూడటం, సదరు ఉపాధ్యాయుడు ఇదే తీరుతో గతంలో సస్పెండ్ అయినా, ఆయన్ను తిరిగి అక్కడే నియమించడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నాయి. ఇవే ఆరోపణలతో సస్పెండ్ అయిన ఆయన్ను అక్కడే నియమించకుండా ఉంటే ఈ వ్యవహారం జరిగేది కాదని పేర్కొంటున్నారు.

అసలేం జరిగిందంటే?

డీఈడీ శిక్షణలో భాగంగా విద్యార్థులను జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలలకు శిక్షణ నిమిత్తం పంపిస్తుంటారు. శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన అనంతరం కళాశాలలో విద్యార్థులందరితో సమావేశం నిర్వహించి వారి తొలి శిక్షణ అనుభవాలను, అక్కడ ఎదుర్కొన్న ఇబ్బందులపై అధ్యాపకులు అభిప్రాయాలను తెలుసుకుంటారు. ఇలా డైట్‌లో జూలై మాసంలో కార్యక్రమాన్ని నిర్వహించగా ఓ విద్యార్థిని డైట్ కళాశాల ఆవరణలోని పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడి నుంచి తనకు ఎదురైన చేదు అనుభవాన్ని అందరు విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో వివరించినట్టు సమాచారం. దీంతో కళాశాల బాధ్యులు, అధ్యాపకులు సదరు ఉపాధ్యాయుడిని పిలిచి వివరణ అడిగినట్టు తెలిసింది. అయితే అతడు చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు వారినే దబాయించే ప్రయత్నం చేసినట్టు వినికిడి. దీంతో కళాశాల అధ్యాపకులు ఖంగుతిన్నారు.

అయితే అక్కడే ఉన్న మహిళా అధ్యాపకులు, సిబ్బంది సదరు ఉపాధ్యాయుడి తీరుతో ఆగ్రహం వ్యక్తం చేసి విద్యార్థినితో అనుచితంగా ప్రవర్తించడమేగాక దబాయించడమేంటని ఎదురుతిరిగినట్టు తెలిసింది. దీంతో సదరు ఉపాధ్యాయుడు సమాధానం చెప్పకుండా వెళ్లిపోయాడు. మహిళా అధ్యాపకులు, సిబ్బంది ఎదురుతిరగడంతో ఆ రోజు వాడివేడిగా చర్చ జరిగినట్టు వినికిడి. ఒక విద్యార్థి బాహాటంగా తనకు జరిగిన అన్యాయాన్ని, కీచక ఉపాధ్యాయుడు తనను మానసికంగా పెట్టిన ఇబ్బందులను ఏకరువు పెట్టగా, వెంటనే విషయాన్ని ఉన్నతాధికారులకు చెప్పి చర్యలకు సిఫారసు చేయాల్సిందిపోయి అంతా మిన్నకున్నారు. అయితే ఈ విషయం ఆ నోటా ఈ నోట వెలుగుచూసింది.

విచారణ అధికారులను మారిస్తేనే..

గతంలో ఇదే వ్యవహార శైలితో సస్పెండ్‌కు గురైన ఉపాధ్యాయుడిని తిరిగి అదే పాఠశాలలో నియమించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయనే తిరిగి జూలై మాసంలో విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించినట్టు తెలుస్తోంది. ఆయన్ను అదే స్థానంలో నియమించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినవస్తోంది. కాగా, తాజా ఘటనపై విచారణను అటకెక్కించి విషయాన్ని సద్దుమణిగేలా చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఉపాధ్యాయుడిని కాపాడేందుకు కొన్ని సంఘాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయని, విద్యాశాఖ పెద్దలు సైతం తూతూ మంత్రంగా విచారణను ముగించాలని చూస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడు, ప్రస్తుతం ఆయనపై

- మిగతా 8వ పేజీలో...

సత్వర న్యాయం అందించాలి

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న హైకోర్టు జడ్జి జస్టిస్ విజయసేన్‌రెడ్డి

నల్లగొండ టౌన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయవాదులు న్యాయస్థానాలకు సంపూర్ణ సహకారం అందించాలని హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలనా జడ్జి జస్టిస్ విజయసేన్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన న్యాయవాదుల సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయవాద వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని అన్నారు. డబ్బే ప్రధానం కాదని, సేవలతోనే సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు. న్యాయవాదులు నిరంతరం వివిధ కోర్టుల తీర్పులను అధ్యయనం చేస్తూ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. జిల్లా న్యాయాధికారి ఎం.నాగరాజు మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో కక్షిదారులకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కట్ట అనంతరెడ్డి, మంద నగేష్, పెరుమాళ్ల శేఖర్, ఫిరోజ్, నాంపల్లి భాగ్య, కీసర శ్రీనివాస్‌రెడ్డి, ఎం.ఆదిరెడ్డి, జి.వెంకటేశ్వర్లు, జి.వెంకటరమణారెడ్డి, ఎన్.భీమార్జున్‌రెడ్డి, జి.జవహర్‌లాల్, ఎం.ప్రమీల, ఎన్.సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ స్వాగతం: జిల్లా కేంద్రానికి వచ్చిన హైకోర్టు జడ్జి జస్టిస్ బి.విజయసేన్‌రెడ్డి కలెక్టర్ శనివారం కోర్టు ఆవరణలోని అతిథిగృహం వద్ద మర్యాద పూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఎస్పీ శివరాంరెడ్డి, తదితరులు ఉన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి

శాలిగౌరారం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై.శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఇటుకులపహాడ్ గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. గ్రామంలో దివ్యాంగులైన జిల్లోజు పూలమ్మ, జిల్లోజు రాములుకు సదరం సర్టిఫికెట్లు, వారికి రూ.2వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగులైన అక్కాతమ్ముడు పూలమ్మ, రాములుకు త్వరలోనే పెన్షన్, ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు.అనంతరం గ్రామంలోని హైస్కూల్, పీఎస్‌ను తనిఖీచేసి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. శ్రీనిధి రుణాల రికవరీ గురించి స్వయం సహాయక మహిళా సంఘాలతో చర్చించారు. పాఠశాల ఆవరణలో మొక్క నాటారు. దివ్యాంగ అక్కా సోదరుడికి కాంగ్రెస్ నేత సుల్తాన్ యల్లయ్య, రామలింగమ్మ దంపతులు మినీ గ్యాస్ సిలిండర్‌ను అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఉపాధి హామీ ఏపీవో జంగమ్మ, ఈసీ విశ్వనాథుల వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



కలెక్టర్ ఇలా త్రిపాఠి

వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీచేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

వేములపల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు తప్పనిసరిగా వారి పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను, ప్రాథమిక పాఠశాలలను, హాస్టళ్లను సందర్శించాలన్నారు. వైద్యులు, ఆర్‌బీఎస్‌కే బృందాలు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైతే మెరుగైన చికిత్స కోసం సమీపంలోని ఏరియా ఆస్పత్రులకు పంపాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలన్నింటినీ ప్రభుత్వం జారీచేసిన ప్రొఫార్మలో పొందుపరచాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టిసారించి గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. విష జ్వరాలతో వచ్చిన వారిని నిరంతరం పరీక్షించి చికిత్స అందించాలన్నారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించి అవసరమైన వైద్య పరీక్షలు చేయాలన్నారు. ఆమె వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో కేస రవి, మండల వైద్యాధికారి డాక్టర్ సుచరిత, ముస్తాక్‌అహ్మద్, ఎంపీడీవో దండ జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ హేమలత, శాంతాకుమారి, ఆర్‌ఐ మహేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి

(ఆంధ్రజ్యోతి, మాడ్గులపల్లి): విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం మండలంలోని కుక్కడం గ్రామంలోని కేజీబీవీని ఆమె తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. దసరా సెలవులు ఉన్నందున పాఠశాలలోని విద్యార్థినులను తీసుకెళ్లేందుకు వచ్చిన తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడి వసతి సదుపాయాలపై ఆరా తీశారు. ఆమె వెంట ఎస్‌వో వసంత, సిబ్బంది సునీత, తదితరులు ఉన్నారు.

సంక్షేమ బోర్డు రక్షణకు ఐక్య పోరాటాలు

సీఐటీయూ నేత రాములు



మహాసభలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు

నల్లగొండ రూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కార్మికులు పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డు రక్షణకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వంగూరి రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.కోటమరాజు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని పెద్దబండలో నిర్వహించిన సంఘం జిల్లా సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంభిస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను మార్పు చేసి నాలుగు కోడ్‌లుగా విభజించిందన్నారు. ఈ లేబర్‌కోడ్‌లు కార్మికులను కట్టు బానిసలుగా చేస్తాయని ఆరోపించారు. అడ్డా ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అడ్డాకు వచ్చే వారి పేర్లు నమోదుచేసుకొని పనిలేని రోజుల్లో సంక్షేమ బోర్డు ద్వారా సగం కూలి చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 23న లేబర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభ ప్రారంభానికి ముందు సంఘం జెండాను జిల్లా అధ్యక్షుడు కంచి కేశవులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో తుమ్మల వీరారెడ్డి, చినపాక లక్ష్మీనారాయణ, భైరం దయానంద్, జ్యోతి ఉపాధ్యక్షుడు, ఎండి.సలీం, సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, యాదయ్య, అవుట రవీందర్, పోలే సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పండగ పూట పస్తులుండాల్సిందేనా

మెడికల్ కళాశాల అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఆవేదన



నిరసన తెలుపుతున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బంది

నల్లగొండ టౌన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): వేతనాలు రాకపోవడంతో దసరా పండగ పూట కూడా పస్తులుండాల్సిందేనా అని మెడికల్ కళాశాల అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు నెలలుగా అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ నిర్వాహకులు వేతనాలు ఇవ్వకపోవడంతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. వెంటనే వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం విధులను బహిష్కరించి మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేషన్ భవనం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, మెడికల్ కళాశాలలో మొత్తం 40 మంది వరకు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. కాంట్రాక్ట్ దక్కించుకున్న ముంబైకి చెందిన ఏజెన్సీ నిర్వాహకులు బాధ్యతలను ఇక్కడున్న వారికి అప్పగించి చేతులు దులుపుకోవడంతో నెలనెలా రావాల్సిన వేతనాలు సక్రమంగా అందక తరచూ ఆందోళనలు చేయాల్సి వస్తోందన్నారు. దీనికి తోడు ఈపీఎఫ్, ఈఎస్‌ఐ కూడా గడిచిన ఏడాది కాలంగా చెల్లించడం లేదన్నారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో పస్తులుండాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి.జానయ్య, రాజి, ప్రశాంత్, రజిత, నాగమణి, ముధు, మురళి, కవిత, చంద్రమ్మ, సైదమ్మ, శైలజ, జ్యోతి, కవిత, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కుంభకోణాలకు
కేరాఫ్ నల్లగొండ

బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): జిల్లా కాంగ్రెస్ కుంభకోణాలకు కేరాఫ్‌గా మారిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి విమర్శించారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 11 నియోజకవర్గాల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు జిల్లాకు చేసింది గుండుసున్నా అని ఎద్దేవా చేశారు. వారి హయాంలో యూరియా, ఇసుక, మట్టి, రాగి, సన్నబియ్యం తరలింపు అక్రమాలు జరుగుతుండగా, జిల్లా కమీషన్ హబ్‌గా మారిందన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో కాపర్ విక్రయించి కుంభకోణానికి పాల్పడిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, యూరియాను దారి మళ్లించారని ఆరోపించారు. గూడ్స్ రైలులో వచ్చిన యూరియాను జానా తనయులైన ఎంపీ రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి వారి ప్రాంతాలకు తరలించుకున్నారన్నారు. యూరియా అక్రమ తరలింపుతో వచ్చిన డబ్బునే ఎమ్మెల్యే బీఎల్ఆర్ సీఎం రేవంత్‌రెడ్డికి ఇచ్చారన్నారు. కమీషన్లంటే ఇష్టమైన సీఎం ఈ అక్రమాలపై విచారణ చేపట్టకుండా, చర్యలు తీసుకోకుండా, బీఎల్ఆర్ ఇచ్చిన డబ్బు తీసుకొని కుంభకోణంలో భాగస్వామ్యులయ్యారన్నారు. ఇంత జరుగుతున్నా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలకు ఎమ్మెల్యే బీఎల్ఆర్ క్షమాపణ చెప్పి, పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు సాధినేని శ్రీనివాసరావు, కనపర్తి సత్యప్రసాద్, సజ్జల నాగిరెడ్డి, బంటు సైదులు, ఎడ్ల రమేష్, కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, గడ్డం వెంకటరెడ్డి, పదమాం భరత్, రవికుమార్, మేశ్యానాయక్, అభి, వేణు, వెంకట్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మహిళా శిశు సంక్షేమాధికారి కృష్ణవేణి

ప్రతీ ఒక్కరు పోషకాహారం తీసుకోవాలి

చందంపేట, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు పోషకాహారం తీసుకోవాలని జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్వస్థ్ నారీ శక్తి అభియాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బాలికలు, గర్భిణులు, మహిళలు, యువతులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. దీంతో రోగనిరోధకశక్తి పెరగడంతోపాటు శరీరానికి కావాల్సిన అన్ని రకాల పోషకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్‌బాబు, మండల వైద్యాధికారి చందులాల్, సీడీపీవో చంద్రకళ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ప్రసన్న, సత్యకుమారి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌లో బాధితులకు నిధుల వాటా పెంచాలి

మునుగోడు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): నిరుపేద, పేద మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఎంతగానో భరోసా నిచ్చే ముఖ్యమంత్రి సహాయనిధి పథకం (సీఎంఆర్‌ఎఫ్) ద్వారా బాధితులకు చెల్లించే నిధుల వాటాను పెంచాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో సంస్థాన్‌నారాయణపురం, చిట్యాల, మునుగోడు మండలాలకు చెందిన బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేదలు తమ ఆరోగ్యం బాగుకోసం కోసం ఖర్చు చేసిన మొత్తంలో సగం సైతం చెల్లించకపోవడంతో బాధితులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో కె.శ్రీనివాస్, రామచంద్రం, బొల్గూరి నర్సింహ, వెంకటేశ్వర్లు, గాలయ్య, లాలు, చలపతి, పాల్గొన్నారు.

నేడు దేవరకొండలో కబడ్డీ జట్ల ఎంపిక

నాగార్జునసాగర్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): దేవరకొండ జడ్పీ హైస్కూల్‌లో ఆదివారం 35వ సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూలోక రావు, కర్తయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలకు హాజరయ్యే బాలబాలికలు 16 సంవత్సరాల లోపు ఉండి 55 కేజీల బరువు ఉండాలని సూచించారు. ఎంపికకకు హాజరయ్యే అభ్యర్థులు పదో తరగతి మెమో, ఆధార్‌కార్డు తీసుకురావాలని అన్నారు.

దసరా సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): దసరా సెలవులను సద్వినియోగం చేసుకునేలా తల్లిదండులు చూడాలని ఎస్‌ఐ అజ్మీరారమేష్ సూచించారు. మండల కేంద్రంలోని సాగర్‌రోడ్డులోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం వద్ద విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు సెల్‌ఫోన్ ఇవ్వడం ద్వారా ఏ విధంగా చెడువ్యసనాలకు గురవుతారో వివరించారు.

ఆసరా పింఛన్లు పెంచాలి : ఎమ్మార్పీఎస్



ముప్పారంలో ధర్నా చేస్తున్న పింఛన్‌దారులు

నిడమనూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ప్ర భుత్వం తక్షణమే ఆసరా పింఛన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, మండల ఇన్‌చార్జి తరి ఏడుకొండలు డిమాండ్ చేశారు. మండలంలోని ముప్పారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట పింఛన్‌దారులు శనివారం ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులకు రూ.6వేలు, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళల పింఛన్లు రూ.4 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 23వ తేదీన హాలియాలో పింఛన్‌దారుల మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పెరిక సుజాత, మీసాల సమీర్, యాదమ్మ, కనకమ్మ పాల్గొన్నారు.

పది రోజులుగా

నిలిచిన మిషన్‌భగీరథ నీటి సరఫరా

డిండి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): పది రోజులుగా మిషన్‌భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో తాగునీటి కోసం గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట, నేరేడుగొమ్ము, డిండి, దేవరకొండ మండలాలలోని గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. డిండి మండలంలో 23 గ్రామాలకు నీటి సరఫరా కావడంలేదు. నాలుగు మండలాల పరిధిలోని 103 గ్రామాలకు ఈ నెల 11వ తేదీ నుంచి తాగునీరు అందడంలేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిండి మండలంలోని కందుకూరు వాగు వరద ప్రవాహానికి మిషన్‌భగీరథ పైప్‌లైన్ కొట్టుకుపోవడం వల్లే 103గ్రామాలకు నీటి సరఫరాకు అంతరాయం కలిగిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అడవిదేవులప ల్లి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ని యోజకవర్గంలోని రైతుల సంక్షేమానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదిక వద్ద శనివా రం ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ మాట్లాడుతూ హంగు ఆర్భాటాలతో వివాహ విందులు నిర్వహించే నేటి సమాజం లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడి రిసెప్షన్‌ను రద్దు చేసుకొని నియోజకవర్గ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని లక్ష మంది రైతులకు ఉచితంగా యూరియాను అందించాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి రూ.2కోట్ల సొంత నిధులను కేటాయించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వర్‌రావు, లాలునాయక్, హనుమంతునాయక్, కొర్ర అశోక్‌నాయక్, గుండా శ్రీను, చిరంజీవి, లచ్చు, వీరాంజనేయులు, హరీష్, మల్లి, కోటేశ్వర్‌రావు, కాశయ్య, శ్రీను, రామాంజి, శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులకు గుణాత్మక విద్యనందించాలి

హాలియా, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ఉత్తమమైన గుణాత్మకమైన విద్యను అందించేందుకు ఉపా ధ్యాయులంతా ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వహించి మంచి ఫలితాలు సాధించాలని టీపీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొల్లు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన టీపీఆర్టీయూ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకు న్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా చెన్ను వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మంచికంటి మధును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీపీఆర్టీయూ నిరంతరం కృషి చేస్తుందన్నారు. అనంతరం నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు మందా సైదులురావుగౌతమ్, పెనుగొండ సుబ్బారావు, పాంపాటి అరవిందకుమార్, నెమలి వెంకట్‌రెడ్డి, మెగావత్ లోక్‌నాథ్, అహ్మద్, వడ్త్యా నోవా, కుంచం హరివర్ధన్, రవినాయక్, మొక్క పరుశురాంగౌడ్, కూన్‌రెడ్డి సైదిరెడ్డి, పాంపాటి పాండరయ్య, వాసుదేవుల పుల్లారెడ్డి, హనిమిరెడ్డి పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం మహాసభను జయప్రదం చేయాలి

హాలియా, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): హాలియాలో ఈ నెల 25వ తేదీన నిర్వహించే కల్లుగీత కార్మిక సంఘం మహాసభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగోని సీతారాములు పిలుపునిచ్చారు. హాలియాలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేతివృత్తుల్లో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని ఈ వృత్తిలో ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయని, వాటిని నివారించడానికి ప్రతి గ్రామంలో అర్హులైన గీత కార్మికులకు సేఫ్టీ కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25వ తేదీన జరిగే మహాసభకు కల్లుగీత కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్తయ్యగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు



షేక్ సుబాన్‌ను సన్మానిస్తున్న ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు

తిరుమలగిరి(సాగర్), సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): దేశ భవిష్యత్తు, నిర్మాణం ఉపాధ్యాయుల చే తుల్లోనే ఉం దని, ఒక విద్యార్థి భవిష్యత్తు ఉపాధ్యాయుడి వల్లే సాధ్యమని సహజ కవి సుబాన్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో శనివారం ఎంఈవో కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుబాన్‌ను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంతో పాటు తల్లిదండ్రులు, గురువులు, స్నేహితులు గురించి సులువైన పదబంధాలతో అందరికి అర్థమయ్యే రీతిలో కవితలు రాయడం నేర్పరి అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృతయ్య, జార్జ్ సత్యనారాయణ, బాలు, సరోజినిదేవి, అనిత, గౌసియా, బాను, వినయ్, కుమారస్వామి, వెంకటేశ్వర్లు, లక్ష్మీరాం తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధే మా లక్ష్యం

● ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

తిరుమలగిరి(సాగర్), సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నాయకునితండాలో రూ.2.80కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి కాలయాపన చేసిందే తప్పా ఏర్పాటు చేయలేదని అన్నారు. గిరిజనులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇచ్చే లక్ష్యం



హాలియా: కంప్యూటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

తోనే రెవెన్యూ పైలట్ ప్రాజెక్టు ద్వారా భూ సర్వే చేశామని త్వరలోనే ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో నాయకునితండా నుంచి సపావత్‌తండా వరకు జమ్మనకోట నుంచి సాగర్ పైలాన్‌కాలనీ వరకు, గోడుమడక నుంచి తునికినూతల, రంగుండ్ల నుంచి లక్ష్మీపురం వరకు లింకురోడ్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్‌చైర్మ న్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, డీసీసీ ఆర్గనైజింగ్ సె క్రటరీ గడ్డం సాగర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, డీఈ శ్రీనివాసచారి, ఏడీ దీప్తి, ఏఈలు వెంకట్‌రెడ్డి, తిరుపతయ్య, నాగేశ్వర్‌రా వు, నాయకులు మెరావత్ మునినాయక్, రమావత్ కృష్ణనాయక్, లాలునాయక్, బిచ్యాలునాయక్, నాగేందర్, కొండలు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి

హాలియా: పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శనివారం అలీనగర్‌లో సుమారు రూ.6లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పోషణమాసం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అదే విధంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వజ్ర తేజ రైస్ క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో విద్యార్థులకు 20 డ్యూయల్



నాయకునితండాలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

డెస్క్ బెంచీలు, 2 కంప్యూటర్లు, 1 ప్రింటర్, స్పీకర్, పాఠశాలకు పెయింగ్‌లను ఇప్పించగా వాటిని ఎమ్మెల్యే ప్రారంభించి విద్యార్థులకు మంచి గుణాత్మకమైన విద్యను కంప్యూటర్ పరిజ్ఞానంతో నేర్పించాలని సూచించారు. అదేవిధంగా ఒద్దుల కృష్ణారెడ్డి సుమారు లక్ష రూపాయల విలువైన 3 డిస్కటాప్ టేబుల్స్, ఒక బీరువా, విద్యార్థులకు కుర్చీలు, పాఠశాల సిబ్బందికి టేబుల్స్, కుర్చీలను బహూకరించారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, కుందూరు రాజేందర్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, వెంపటి శ్రీనివాస్, మహ్మద్ అక్బర్, లింగాల ప్రభాకర్, ఏసీడీపీవో సువర్ణ, సూపర్‌వైజర్ రమాదేవి, హెచ్ఎంలు ప్రకాష్, రమాదేవి, ఉపాధ్యాయులు వివరాం, సీఆర్పీ శ్రీను, సరిత, సైదాబేగం, గౌస్య, ఫరీదాబేగం, శశికళ, యాదమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

హాలియా, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): మహిళలు ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణ అన్నారు. శనివారం హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ - స్వశక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య మహిళ - శక్తివంతమైన కుటుంబ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు. స్వస్థ్ నారీ - స్వశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా అనుముల మండల వ్యాప్తంగా మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందిస్తామన్నారు. అనంతరం ప్రత్యేక స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ భవ్య గర్భిణులకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు నిర్వహించారు. యువతుల్లో రోగ నిర్ధారణ, ఎనిమియా, రక్తపోటు, షుగర్, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలను నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో సుమారు 182 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో తావు నాయక్, పీహెచ్‌ఎస్‌వో లూర్దుమేరీ, హెచ్‌ఈ అనసూర్య, సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, తబిత, హెల్త్‌అసిస్టెంట్ సైదులు, ఎండీ జావెద్, దయాసాగర్, లకుపతి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, మౌనిక, డీఈవో పళని, ఏఎన్ఎం స్వాతి, ఎంఎల్‌హెచ్‌పీ నాగరాజు, నందిని, ఝాన్సీ, నీరజ, మంజుల, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న మహిళలు

మద్యం దుకాణాలను గౌడ కులస్థులకు కేటాయించాలి



గుత్తా సుఖేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గౌడ సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాల్లో 25 శాతం గౌడ కులస్తులకు కేటాయించేలా ప్రభుత్వానికి సూచించాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడు గుండు శ్రీ రాములుగౌడ్ కోరారు. తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు శ్రీరాములుగౌడ్ మాట్లాడుతూ కల్లు, మద్యం దుకాణాలు గౌడలకు కు లవృత్తులుగా ఉన్నాయని, ఆయా వ్యాపారాల్లో త మను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో గౌడ కులస్థులకు 25 శాతం దుకాణాలు కేటాయిస్తామని హామీ ఇచ్చి నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సురకారపు ఉదయభాస్కర్‌గౌడ్, అన్నెబోయిన తి రుపతయ్య, గుణగంటి శ్రీనివాస్, పెద్ది సైదు లు, అయితగాని సత్యం, విజయ్, రాములు, వెంకటేష్, హరినాథ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొండమల్లేపల్లి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కొండమల్లేపల్లి ఎంపీపీఎస్, మండలంలోని దోనియాల ఎంపీపీఎస్‌లలో టీచర్, ఆయా పోస్టుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో ఆర్.నాగేశ్వర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ ప్రైమరీ టీచర్ పోస్టునకు 18 నుంచి 44 సంవత్సరాలు ఉండి ఇంటర్ లేదా డిగ్రీ, లేదా బీఈడీ అర్హత కలిగి ఉండాలని, నెలకు రూ.8వేలు వేతనం అందించనున్నట్లు తెలిపారు. అలాగే ఆయా పోస్టుకు 18 నుంచి 44 సంవత్సరాలు ఉండి 7వ తరగతి పాస్ అయి ఉండాలని, నెలకు రూ.6వేలు వేతనం అందించనున్నట్లు తెలిపారు. ఈ నెల 22వ తేదీలోగా ఎంఈవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

● పెద్దఅడిశర్లపల్లి: పీఏపల్లి మండలంలోని తిరుమలగిరి గ్రామం, అజ్మాపురం ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ప్రారంభించిన ప్రీప్రైమరీ తరగతులకు తాత్కాలిక పద్ధతిన బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈవో వెంకటయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22న సాయంత్రం 4గంటల వరకు ఎంఈవోకు అందజేయాలని కోరారు. దరఖాస్తు ఫారాలు డీఈవో నల్లగొండ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

సాయినాథుని అనుగ్రహం పొందాలి

చింతపల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ సాయినాథుని అనుగ్రహం పొందాలని కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య అన్నారు. చతుర్దశిని పురస్కరించుకొని శనివారం కుటుంబసభ్యులతో సాయినాథుని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా సనాతన ధర్మ పరిరక్షణ కోసం తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నిత్య కల్యాణ పచ్చతోరణంలా నిత్య పూజలతో పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి వూరె కృష్ణయ్య, గోశాల ఇన్‌చార్జి కుంభం పుల్లారెడ్డి, కార్యవర్గ సభ్యుడు తడకమళ్ల శ్రీనివాస్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రులపై దాడులు

● ఆర్ఎంపీలపై చర్యలకు సిఫారసు

హాలియా,సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): అర్హత లేకున్నా వైద్యం నిర్వహిస్తున్నారనే ఫిర్యాదు మేరకు తెలంగాణ మెడికల్ కౌన్సిలర్ రిజిస్టర్ డాక్టర్ లాలయ్యకుమార్, మహేష్‌కుమార్ ఆదేశాల మేరకు కౌన్సిల్ వైస్‌చైర్మన్ డాక్టర్ శ్రీకాంత్ వర్మ శనివారం హాలియా, నిడమనూరులలో ప్రైవేట్ ఆస్పత్రుల్లో తనిఖీలు నిర్వహించారు. అర్హత లేకున్నా ఆర్ఎంపీ వైద్యం చేస్తున్న నిడమనూరులోని శ్రీలక్ష్మి ఫస్ట్‌ఎయిడ్ సెంటర్, సంధ్య డయాగ్నస్టిక్ సెంటర్, శివ ఫస్ట్‌ఎయిడ్ సెంటర్, హాలియాలోని స్టార్ క్లినిక్, దాసు ఫస్ట్‌ఎయిడ్ సెంటర్, వెంకట్ పద్మ క్లినిక్‌లపై దాడులు నిర్వహించి నిర్వాహకులైన ఆర్ఎంపీ వైద్యులు కాశయ్య, స్వాతి, బాలకృష్ణ, సయ్యద్, పాండు, దాసులపై ఉన్నతాధికారులకు చర్యల నిమిత్తం సిఫారసు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎంసీ చట్టం ప్రకారం ఎంబీబీఎస్ అంత కంటే ఉన్నత డిగ్రీ కలిగి తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ పొందిన వైద్యులు మాత్రమే వైద్యం నిర్వహించాలని అన్నారు. అలా కాకుండా ఆర్ఎంపీ వైద్యులు ఎలాంటి ఇంజెక్షన్లు, సెలైన్‌లు ఇవ్వడం, మందులు రాయడం చట్టవిరుద్ధమని కౌన్సిల్ హెచ్చరిస్తున్నట్లు పేర్కొన్నారు. వీరిపై ఉన్నతాధికారులకు ఆధారాలతో సిఫార్సు చేస్తున్నామని పేర్కొన్నారు.



ప్రైవేట్ ఆస్పత్రులపై దాడులు చేస్తున్న మెడికల్ కౌన్సిల్ అధికారులు

రాష్ట్రస్థాయి టీఎల్ఎం మేళాకు కేశంనేనిపల్లి టీచర్ ఎంపిక

పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గుడిపల్లి మండలం కేశంనేనిపల్లి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు డి.శ్రీనివాస్‌రెడ్డి జిల్లా స్థాయి టీఎల్ఎం మేళాలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయి టీఎల్ఎం మేళాలో ప్రతిభ కనబర్చిన శ్రీనివాస్‌రెడ్డికి జిల్లా అధికారులు బహుమతి అందజేశారు. ఈ మేరకు రాష్ట్రస్థాయికి ఎంపికైన మండల విద్యాధికారి శ్రీనయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన ఉపాధ్యాయుడు డి.శ్రీనివాస్‌రెడ్డిను మండల విద్యాధికారి సముద్రాల శ్రీనయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అభినందించి సన్మానించారు. అనంతరం రాష్ట్రస్థాయిలో కూడా డి.శ్రీనివాస్‌రెడ్డి విజయం సాధించాలని తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు.

విలేకరులు ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానకర్తలు

కొండమల్లేపల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): విలేకరులు ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానకర్తలుగా కీలకపాత్ర పోషిస్తారని శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర దేవాలయ కమిటీ సభ్యులు అన్నారు. కొండమల్లేపల్లి మండలకేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర దేవాలయ కమిటీ, ఆలయ పూజారులు పాల సదాశివశర్మ, పాల గణపతిశర్మ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని విలేకరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నీలా లక్ష్మయ్య, భాస్కరశర్మ, విలేకరులు సయ్యద్‌పాషా, బూడిద శ్రీనివాస్, బొమ్మ వెంకటరమణ, నంద్యాల వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి ముత్యాలు, చిలువేరు శ్రీధర్, షేక్ మొయినుద్దీన్, పెద్దిశెట్టి మహేందర్, కార్తీక్ పాల్గొన్నారు.

తెలంగాణ జీవన ప్రతిబింబం బతుకమ్మ

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, మిర్యాలగూడ అర్బన్, వేములపల్లి, నిడమనూరు, కొండమల్లేపల్లి, దేవరకొండ, చింతపల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): తరతరాల తెలంగాణ జీవన ప్రతిబింబం బతుకమ్మ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ముందస్తు బతుకమ్మ వేడుకల్లో భాగంగా శనివారం పట్టణంలోని పలు పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. పంటల సాగు పనులు ముగించుకుని రైతుల కుటుంబాలు సేదతీరుతన్న తరుణంలో మహిళలు ఎంగిలిపువ్వు బతుకమ్మ మొదలు సద్దుల బతుకమ్మ వరకు వేడుకలను కొనసాగిస్తారని అన్నారు. ప్రకృతిలో లభించే తీరొక్క గడ్డిపూలను పేర్చి బతుకు కోరే బతుకమ్మను దీవెనలిమ్మని కోరుతారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షుడు నర్సిరెడ్డి పాల్గొన్నారు.

● పట్టణంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు జరిగాయి. పట్టణంలోని విద్యాసంస్థల్లో శనివారం విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఉత్సాహంగా సంబరాలు నిర్వహించారు. హాసిత మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బొడ్డుపల్లి వరప్రసాద్ మాట్లాడుతూ పండుగల్లో బతుకమ్మ వేడుక ప్రత్యేకమైనదని అన్నారు. అనంతరం ఉత్తమ బతుకమ్మలు పేర్చిన, సంప్రదాయ వస్త్రధారణ చేసిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెం ట్ మెండు వెంకట్‌రెడ్డి, అధ్యాపకులు కల్పనారాణి, సునీత, భవాని, ధనలక్ష్మి, శాంతి, నరేందర్‌రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

● విజేత డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ్, డైరెక్టర్ పద్మావతి, ప్రిన్సిపాల్ బాలకృష్ణ, మధుచారి, జ్యోతిపాల్గొన్నారు.

● ఆదిత్య ఉన్నతపాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారుతి అ మరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత పాల్గొన్నారు. ఎస్ఆర్ డిజీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకలలో జో నల్ ఇన్‌చార్జి స్నేహలత, ప్రిన్సిపాల్ జానీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● వేములపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్, ఆదర్శ పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం బూరుగు రమేష్, రమణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వాణిశ్రీ, యాదమ్మ, నాగశ్రీ, నాగమణి, శాంతకుమారి, రమాదేవి, వాసంతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

● నిడమనూరు మండల కేంద్రంలోని పలు పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఆదర్శ పాఠశాల, లిటిల్ ఏంజిల్స్ ఉన్నత పాఠశాలల్లో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల, లిటిల్ ఏంజిల్స్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ధన్వంతరిబాబు, యాదలక్ష్మిపాల్గొన్నారు.



బతుకమ్మ వేడుకల్లో హాసిత విద్యార్థినులు, పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

● కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.ఆనందరెడ్డి, ప్రిన్సిపాల్ ఫర్హీన్‌సుల్తానా, బాలయ్య, యశ్వంత్, సుష్మ, కీర్తి, చందన, ధనమ్మ, సరిత, అనంతలక్ష్మి, స్వాతి పాల్గొన్నారు.

● దేవరకొండలో ఏబీవీపీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. దేవరకొండ మోడల్ స్కూల్‌లో బతుకమ్మలను పేర్చి విద్యార్థులతో కలిసి ఏబీవీపీ నేతలు బతుకమ్మ సంబురాల్లో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ యలమల గోపిచంద్, నాయకులు శివ, మౌనిక, శ్రావణి, శిల్ప, నందిని పాల్గొన్నారు.

● చింతపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా వెంకటేశ్వరనగర్ శాంతినికేతన్, గొడకొండ్ల, కుర్మేడ్, చింతపల్లి, కుర్మపల్లి జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు బతుకమ్మ తయారు చేసి నృత్యాలు చేశారు.

డైట్‌లో ఏమిటీ రచ్చ?

(5వ పేజీ తరువాయి)

విచారణ నిర్వహిస్తున్న ఎంఈవోకు గతంలో ఓ విషయంలో అండగా నిలిచారని, ఆమెనే విచారణకు నియమిస్తే నిజం ఎలా తేలుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. విచారణ నిర్వహించే మరొకరిపై గతంలో ఉన్న కేసును తిరగదోడుతామనే బెదిరింపులు వచ్చాయని, వీరిద్దరు విచారణ నిర్వహిస్తే నిజాలు బయటికి రావని పలువురు పేర్కొంటున్నారు. విచారణ అధికారులను మార్చి డైట్ కళాశాల విద్యార్థుల సమక్షంలో బహిరంగ విచారణ నిర్వహిస్తే సదరు ఉపాధ్యాయుడు వ్యవహరించిన తీరు బయటికి వస్తుందని, బాధిత విద్యార్థికి న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూడవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాల్సి ఉపాధ్యాయులు, భవిష్యత్‌లో ఉపాధ్యాయులుగా మారాల్సిన విద్యార్థులతో ఇలా వ్యవహరించిన తీరు జిల్లా అంతటా చర్చనీయాంశం కాగా, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదనకు గురవుతున్నారు. అంతేగాక ఈ ఘటన విద్యాశాఖలోని లోపాలను బహిర్గతం చేస్తోందనే విమర్శలు కూడా వినవస్తున్నాయి.

త్వరగా నివేదిక వచ్చేలా చూస్తా

డైట్ పాఠశాలలో జరిగిన ఘటనపై విచారణ కొనసాగుతోంది. వారం పది రోజుల్లో తుది నివేదిక వచ్చేలా ఆదేశాలు ఇచ్చాం. విచారణపై నియమించిన ఎంఈవో, ప్రిన్సిపాల్ కళాశాలలో విచారణను చేపడుతున్నారు. వారు త్వరగా నివేదిక ఇవ్వనున్నారు. విద్యార్థినులకు డైట్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి సక్రమమైన బోధన అందేలా చర్యలు తీసుకుంటాం. జూలైలో సంఘటన జరిగినట్లు ఆరోపణలు వచ్చినందున సమగ్రంగా విచారణ చేపట్టేందుకు తగిన ఆదేశాలు ఇచ్చాం.

- బొల్లారం భిక్షపతి, డీఈవో

సినిమా గైడ్ : మిర్యాలగూడ: శ్రీనివాస : కిష్కింధపురి, వెంకటేశ్వర: మిరాయ్, రాఘవ: భద్రకాళి, విక్రోస్: కిష్కింధపురి, లిటిల్ హార్ట్స్, మిరాయ్, దక్ష, భద్రకాళి, దేవరకొండ : మనోజ్ : లిటిల్ హార్ట్స్, మైత్రి వెంకటేశ్వర : మిరాయ్